జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | గురువారం 14 మే 2026 | సంపుటి : 01 | సంచిక : 111 | పేజీలు : 12 | వెల :3/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

## ప్రపంచంలో ప్రతి ముగ్గురు వైద్యుల్లో ఒకరు ఇక్కడి నుంచే ఉండాలి

నిడమర్రు వద్ద కిమ్స్ ఆస్పత్రికి భూమిపూజ, బైసర్ స్కిల్ వర్సిటీ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సీఎం చంద్రబాబు

**2027 మే 13న కిమ్స్ ఆస్పత్రిని ప్రారంభిస్తామని వెల్లడి**



**అమరావతి**

రాజధాని అమరావతిలో త్వరలోనే 500 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి అందుబాటులోకి రాబోతుందని సీఎం చంద్రబాబు తెలిపారు. దీనికి ఎలాంటి అనుమతులు కావాలన్న త్వరగా ఇస్తామని వెల్లడించారు. మంగళగిరి మండలం నిడమర్రులో కిమ్స్ ఆస్పత్రి నిర్మాణానికి సీఎం చంద్రబాబు భూమిపూజ చేశారు. అనంతరం బైసర్ స్కిల్ వర్సిటీ నిర్మాణానికి - మిగతా3లో




## నీట్ యూజీ పేపర్ లీక్ కేసులో అరెస్టుల పరంపర

- దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సీబీఐ సోదాలు
- పేపర్ లీక్ కేసులో ఐదుగురు నిందితులను అరెస్టు చేసిన సీబీఐ
- ఏబీవీపీ, కాంగ్రెస్ శ్రేణుల ఆందోళన

## బ్యాంకర్లతో సమన్వయం చేసుకుని సైబర్ నేరాలు

# అరికట్టాలి



- అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- ఏపీలో సైబర్ నేరాల్లో తక్షణ స్పందన, నియంత్రణా వ్యవస్థపై సమీక్ష నిర్వహించిన సీఎం
- బ్యాంక్ ఖాతాలను సైబర్ నేరగాళ్లు వినియోగించకుండా చేపట్టాల్సిన చర్యలు
- గోల్డెన్ అవర్, తదితర అంశాలపై సమాలోచనలు

**అమరావతి**

సైబర్ నేరాల్లో తక్షణ స్పందన–ఏపీలో నియంత్రణా వ్యవస్థపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సైబర్, ఆర్థిక నేరాల నియంత్రణకు యాక్షన్ ప్లాన్ రూపకల్పనపై చర్చించారు. ఇతరుల బ్యాంక్ ఖాతాలను సైబర్ నేరగాళ్లు వినియోగించకుండా చేపట్టాల్సిన చర్యలు, గోల్డెన్ అవర్, ఏపీ సైబర్ పాలసీ తదితర అంశాలపై సమాలోచనలు చేశారు. సైబర్, ఆర్థిక నేరాలకు సంబంధించి 9.29 లక్షల కాల్స్ బాధితుల - మిగతా3లో

## రైతులకు గుడ్ న్యూస్

- వరి కనీస మద్దతు ధర పెంపు
- క్వింటా వరికి కనీస మద్దతు ధర రూ.72 పెంచి రూ.2,441కి పెంపు
- క్వింటా జొన్న మద్దతు ధర రూ.4,023కు పెంచిన కేంద్రం





## హిందూయిజం ఒక జీవన విధానం

- విశ్వాసాన్ని నిరూపించుకోవడానికి గుడికి వెళ్లడం తప్పనిసరేం కాదు
- సుప్రీంకోర్టు
- హిందూయిజంపై విశ్వాసాన్ని నిరూపించుకోవడానికి ఇంట్లో ఒక దీపాన్ని వెలిగించుకున్నా సరిపోతుందని వ్యాఖ్య

## పసుపు పండుగకు సిద్ధమవుతున్న

# నెల్లూరు



- 'మహానాడు'కు 400 ఎకరాల్లో ముమ్మరంగా ఏర్పాట్లు
- ఇఫ్కో సెజ్ భూముల్లో ఈ నెల 27 నుంచి మూడు రోజుల పాటు టీడీపీ మహానాడు
- నిన్నటి వరకూ చిట్టడవి, నేడు మహా మైదానం
- యుద్ధ ప్రాతిపదికన 400 ఎకరాల చదును

**అమరావతి**

నెల్లూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మక 'మహానాడు' పండుగకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. కొడవలూరు మండలం రాచర్లపాడు పరిధిలోని ఇఫ్కో కిసాన్ సెజ్ భూముల్లో ఈ పసుపు పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. మే 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు ఈ మహా సభలు జరగనున్నాయి. నిన్నటి వరకూ చిట్టడవిగా ఉన్న ఆ ప్రాంతం, నేడు ఒక మహా మైదానంగా రూపుదిద్దుకుంటోంది. రాష్ట్ర భవిష్యత్ కార్యాచరణను నిర్ణయించే ఈ సభల కోసం పసుపు శ్రేణులు శ్రమిస్తున్నాయి. - మిగతా3లో




## రోడ్లపైకి వచ్చి జెన్-జీ నిరసనలు చేపట్టాలి

- నీట్ రద్దు వేళ కేజ్రీవాల్ పిలుపు
- మన జెన్–జీ మంత్రులను జైలుకు పంపలేరా
- నీట్–యూజీ పేపర్ లీకేజీపై నిరసనలు తెలపడానికి జెన్–జీ రోడ్లపైకి రావాలి
- కేజ్రీవాల్ కీలక వ్యాఖ్యలు

## వార్షికాదాయం రూ.10 లక్షలు దాటితే

# నో గ్యాస్ సబ్సిడీ!



- ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ నుంచి వినియోగదారులకు మెసేజ్
- మే 1 నుంచి కమర్షియల్ గ్యాస్ ధర రూ.993
- గతంలో 'గివ్ ఇట్ అప్' పేరుతో స్వచ్ఛందంగా గ్యాస్ సబ్సిడీని వదులుకున్న పలువురు

**హైదరాబాద్**

వార్షికాదాయం రూ.10 లక్షలు కన్న ఎక్కువ ఉన్నవారు గ్యాస్ సబ్సిడీకి అర్హులు కాదు. గ్యాస్ సబ్సిడీ పొందుతున్న గృహ వినియోగదారులకు ఆయిల్ మార్కెటింగ్ - మిగతా3లో



## పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా రంగసామి ప్రమాణం

- ఐదోసారి సీఎంగా బాధ్యతలు
- పుదుచ్చేరి సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన రంగసామి
- రంగసామి ప్రమాణస్వీకారంలో పాల్గొన్న బీజేపీ చీఫ్ నితిన్ నబిన్

## వంటగ్యాస్, బియ్యం అక్రమ రవాణా, పెట్రోల్ నిల్వలపై

# నిఘా ఉంచాలి

- గ్యాస్ సరఫరా, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన నాదెండ్ల
- సరిపడా నిల్వలు ఉన్నప్పటికీ పర్యవేక్షణ లోపంతో గ్యాస్ డెలివరీలో జాప్యం జరుగుతోందని ఆగ్రహం
- కొన్ని జిల్లాల్లో గ్యాస్ బుకింగ్ చేసినా డెలివరీలో తీవ్ర జాప్యం జరుగుతోంది
- గ్యాస్ బుక్ చేసిన 4 నుంచి 5 రోజుల్లోనే వినియోగదారుడి ఇంటికి సిలిండర్ చేరేలా యంత్రాంగం పనిచేయాలి
- పెట్రోల్ బంకుల వద్ద కృత్రిమ కొరత సృష్టించకుండా నిత్యం తనిఖీలు నిర్వహించాలి




**అమరావతి**

రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ సరఫరాలో నెలకొన్న బ్యాక్‌లాగ్స్‌ను ఈ నెల 16వ తేదీ నాటికి పూర్తిస్థాయిలో పరిష్కరించాలని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. విజయవాడ నుంచి జిల్లాల పౌర సరఫరాల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్యాస్ సరఫరా, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా నిరోధం, పెట్రోల్ బంకుల పర్యవేక్షణ వంటి కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. కొన్ని జిల్లాల్లో గ్యాస్ బుకింగ్ చేసినా డెలివరీలో తీవ్ర జాప్యం జరుగుతోందని, ముఖ్యంగా పశ్చిమ గోదావరి, ఏలూరు, అనకాపల్లి, విశాఖపట్నం, గుంటూరు జిల్లాల్లో బ్యాక్‌లాగ్స్ - మిగతా3లో

## బలపరీక్షలో నెగ్గిన విజయ్

- టీవీకే సర్కార్‌కు అనుకూలంగా 144 ఓట్లు- డీఎంకే వాకౌట్
- విజయ్ ప్రభుత్వానికి 144 మంది శాసనసభ్యుల మద్దతు
- విజయ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటేసిన 22 మంది సభ్యులు
- బలపరీక్ష సమయంలో వాకౌట్ చేసిన డీఎంకే
- మద్దతు ఇచ్చిన కాంగ్రెస్, వీసీకే, సీపీఐ



# రైతులకు గుడ్ న్యూస్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధరలను పెంపునకు ఆమోదం తెలిపింది. ఖరీఫ్ పంటలను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు రూ.2.6 లక్షల కోట్లు వెచ్చించాలని నిర్ణయించింది. అగ్రికల్చర్ కాస్ట్ ప్రైసెస్ కమిషన్ సిఫార్సుల మేరకు వివిధ పంటలకు కనీస మద్దతు ధరలను కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. క్వింటా వరికి కనీస మద్దతు ధరను రూ.72 పెంచి రూ.2,441 చెల్లించాలని నిశ్చయించింది. క్వింటా జొన్న కనీస మద్దతు ధరను రూ.4,023కు పెంచుతూ నిర్ణయం తీసుకుంది.

"ఏడాదికి 824.41 లక్షల మిలిటన్ టన్నుల పంట సేకరణ చేస్తున్నాం. పంట ఖర్చుకు అదనంగా 50 శాతం కనీస మద్దతు ధరగా నిర్ణయం చేశాం. 2014-26 మధ్య ఖరీఫ్ పంటలకు రూ.19 లక్షల కోట్ల కనీస మద్దతు ధర చెల్లించాం. 2014-26 మధ్య 8,746 లక్షల మిలిటన్ టన్నుల ఖరీఫ్ పంట సేకరించాం. యూపీఏ హయాం కంటే నాలుగు రెట్లు అధికంగా రైతులకు ఖరీఫ్ చెల్లింపులు చేస్తున్నాం" అని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.

**పంటల వారీగా కనీస మద్దతు ధర**

మోదీ సర్కార్ రైతులకు మేలు చూకూరేలా ఈసారి ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధరలను ప్రకటించింది. వాటి వివరాలు ఇప్పుడు చూద్దాం.

క్వింటా వరికి కనీస మద్దతు ధర రూ.2,441
క్వింటా వరి(ఏ-గ్రేడ్)కి కనీస మద్దతు ధర రూ.2,461
క్వింటా జొన్నలు (హైబ్రిడ్) కనీస మద్దతు ధర రూ.4,023
క్వింటా జొన్నలు (మల్దండి) కనీస మద్దతు ధర రూ.4,073
క్వింటా సజ్జల కనీస మద్దతు ధర రూ.2900
క్వింటా రాగుల కనీస మద్దతు ధర రూ.5,205
క్వింటా మొక్కజొన్నల కనీస మద్దతు ధర రూ.2,401
క్వింటా కందుల కనీస మద్దతు ధర రూ.8,415
క్వింటా పెసల కనీస మద్దతు ధర రూ.8,780
క్వింటా మినుముల కనీస మద్దతు ధర రూ.8,200
క్వింటా పత్తి (మధ్యశ్రేణి) కనీస మద్దతు ధర రూ.8,267
క్వింటా పత్తి (దీర్ఘ శ్రేణి) కనీస మద్దతు ధర రూ.8,667
క్వింటా పల్లి కనీస మద్దతు ధర రూ.7,517
క్వింటా ప్రొద్దుతిరుగుడు విత్తనాల కనీస మద్దతు ధర రూ.8,343



క్వింటా సోయాబీన్ (ఎల్లో) కనీస మద్దతు ధర రూ.5,708

**కోల్ గ్యాసిఫికేషన్ పథకానికి కేటాయింపులు**

స్వచ్ఛమైన ఇంధన (క్లీన్ ఎనర్జీ) ఉత్పత్తిని పెంపొందించడం, విదేశీ మారక ద్రవ్యాన్ని భారీగా హరించే దిగుమతులపై ఆధారపడడాన్ని తగ్గించడం లక్ష్యంగా బొగ్గు గ్యాసిఫికేషన్? ప్రాజెక్టులను ప్రోత్సహించాలని కేంద్రం నిర్ణయించింది. ఇందుకోసం రూ.37,500 కోట్ల మేర ప్రోత్సాహకానికి మంత్రిమండలి బుధవారం ఆమోదం తెలిపింది.

"ఈ కోల్ గ్యాసిఫికేషన్ కోసం రూ.37,500 కోట్లను కేటాయించాం. దీని ద్వారా దాదాపు రూ.3000 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాం. అలాగే 75 మిలియన్ టన్నుల బొగ్గును గ్యాసిఫై చేయడానికి ఈ ప్రాజెక్టులను ఏర్పాటు చేయడం జరుగుతుంది" అని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. మన దేశంలో ప్రస్తుతం 401 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని, ఇవి రానున్న 200 ఏళ్లకు సరిపోతాయని వైష్ణవ్ పేర్కొన్నారు. "ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితుల గురించి మనందరికీ తెలుసు. కాబట్టి మనం ఆత్మనిర్భర్ (స్వయం సమృద్ధి)గా మారడానికి అన్ని రకాల నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే బొగ్గు గ్యాసిఫికేషన్?పై ఈ రోజు ఒక పెద్ద నిర్ణయం తీసుకోవడం జరిగింది" అని వైష్ణవ్? చెప్పారు.

కోల్ గ్యాసిఫికేషన్ అంటే పొడి బొగ్గును సింథటిక్ గ్యాస్? (సింగ్యాస్?)గా మార్చే ప్రక్రియ. దీనిని ప్రత్యామ్నాయ ఇంధనంగా ఉపయోగిస్తారు. ఇది కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ ప్రక్రియ ద్వారా మిథనాల్, ఎరువులు, హైడ్రోజన్?, రసాయనాల ఉత్పత్తి చేయడానికి వీలవుతుంది. దీని వల్ల మనం దిగుమతి చేసుకునే చమురు (83 శాతం), మిథనాల్? (90 శాతానికి పైగా), అమ్మోనియా (13-15 శాతం)పై ఆధారపడడం తగ్గుతుంది. అంతేకాదు ఇది ఎల్?ఎన్?జీ, యూరియా, అమ్మోనియం నైట్రేట్?, అమ్మోనియా, కోకింగ్ కోల్ లాంటి వాటి దిగుమతులపై ఆధారపడడం తగ్గిస్తుంది. అదే సమయంలో దేశీయ వనరుల వినియోగాన్ని పెంచి స్వయంసమృద్ధిని ప్రోత్సహిస్తుంది. అందుకే 2030 నాటికి 100 మిలియన్ టన్నుల బొగ్గు గ్యాసిఫికేషన్ సామర్థ్యాన్ని సాధించాలని దేశం లక్ష్యంగా పెట్టుకుంది.

# హిందూయిజం ఒక జీవన విధానం

హిందూయిజం అనేది జీవన విధానమని, ఈ విశ్వాసాన్ని నిరూపించుకోవడానికి గుడికి వెళ్లడం లేదా పూజలు చేయడం తప్పనిసరేం కాదని తొమ్మిది మంది న్యాయమూర్తుల సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. హిందూయిజంపై విశ్వాసాన్ని నిరూపించుకోవడానికి ఇంట్లో ఒక దీపాన్ని వెలిగించుకున్నా సరిపోతుందని తేల్చి చెప్పింది. కేరళలోని శబరిమల ఆలయం సహా పలు మతపరమైన ప్రదేశాల్లో మహిళలపై వివక్షకు సంబంధించిన పిటిషన్లతో పాటు దావూదీ బోహ్రాలతో సహా పలు మతాలు పాటించే మత స్వేచ్ఛ పరిధిపై విచారణ జరిపే క్రమంలో బుధవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ ధర్మాసనంలో న్యాయమూర్తులు జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ అహ్సనుద్దీన్ అమానుల్లా, జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్, జస్టిస్ ప్రసన్న బి వరాలే, జస్టిస్ ఆర్ మహదేవన్, జస్టిస్ జోయ్ మాల్యా బాగ్చి కూడా ఉన్నారు. శబరిమల ఆలయ ప్రవేశ తీర్పును 2018 సెప్టెంబర్ 28న సుప్రీంకోర్టు ఇచ్చింది. అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. 10 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలను శబరిమల ఆలయంలోకి అనుమతించకపోవడం రాజ్యాంగ విరుద్ధమని



4:1 మెజారిటీతో ఆనాడు సుప్రీంకోర్టు బెంచ్ తీర్పు ఇచ్చింది. 2018 నాటి ఈ తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పునస్సమీక్ష పిటిషన్లపై ప్రస్తుతం సుప్రీంకోర్టులో 9 మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరుపుతోంది. దీనిపై తమ వాదనలను కూడా వినాలంటూ పలువురు మధ్యంతర పిటిషన్లు దాఖలు చేశారు. ఈ విచారణలో భాగంగా 15వ రోజున (బుధవారం) మధ్యంతర పిటిషన్ దాఖలు చేసిన ఒక పక్షం తరఫున అడ్వకేట్ డాక్టర్ జి. మోహన్ గోపాల్ వాదనలు వినిపించారు.

**ఇప్పుడందరూ వేదాలను అంగీకరిస్తున్నారా?**

"హిందూ మతంలోని పలు వర్గాల నుంచే సామాజిక న్యాయం కోసం డిమాండ్ వస్తోంది. హిందూయిజాన్ని ఒక మత వర్గంగా నిర్వచించారు. మతం, తత్వశాస్త్రానికి సంబంధించిన అన్ని విషయాల్లో వేదాలను అత్యున్నత ప్రమాణంగా అంగీకరించేవాడే హిందువు అని 1966లో తీర్పు ఇచ్చారు. హిందువులందరి అభిప్రాయాలను తీసుకోకుండానే గతంలో కోర్టులు ఈవిధంగా ఒక నిర్ణయానికి వచ్చాయి. హిందువుల్లో ఎవ్వరూ ఎప్పుడూ అలా చెప్పలేదు. నాకు వేదాల పట్ల అత్యంత గౌరవం, గొప్ప ఆరాధనా భావం ఉన్నాయి. కానీ, నేడు హిందువులుగా వర్గీకరించిన ప్రతి ఒక్కరూ అన్ని ఆధ్యాత్మిక, తాత్విక విషయాల్లో వేదాలను అత్యున్నత ప్రమాణంగా అంగీకరిస్తున్నారు అన్నది వాస్తవమేనా?" అని మధ్యంతర పిటిషన్ దాఖలుచేసిన ఒక పక్షం తరఫున అడ్వకేట్ డాక్టర్ జి. మోహన్ గోపాల్ సుప్రీంకోర్టులో వాదన వినిపించారు.

**అందుకే హిందూ మతాన్ని జీవన విధానం అంటారు**

ఈ వాదనపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నాగరత్న స్పందిస్తూ, "అందుకే హిందూ మతాన్ని ఒక జీవన విధానం అంటారు. ఒక హిందువు హిందువుగా ఉండటానికి తప్పనిసరిగా గుడికి వెళ్లడం గానీ, ఏదైనా ఆచారం పాటించడం గానీ అవసరం లేదు" అని ఆమె పేర్కొన్నారు. "ఆచారబద్ధంగా ఉండాల్సిన అవసరం లేదు. ప్రజలు తమ విశ్వాసాన్ని కలిగి ఉండటానికి ఎవరూ అడ్డు రాలేరు" అని జస్టిస్ నాగరత్న తెలిపారు. "ఒక వ్యక్తి హిందూ మత విశ్వాసాన్ని నిరూపించుకోవడానికి, గుడిసెలో దీపాన్ని వెలిగించుకున్నా సరిపోతుంది" అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ఈసందర్భంగా కీలక వ్యాఖ్య చేశారు.

# రోడ్లపైకి వచ్చి జెన్-జీ నిరసనలు చేపట్టాలి

నీట్-యూజీ 2026 పరీక్షల్లో పేపర్ లీకేజీలు, అక్రమాల ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో పరీక్ష రద్దు అయిన సంగతి తెలిసిందే. దీనిపై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జెన్-జీ (యువత) రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలియజేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్? అరవింద్ కేజ్రీవాల్ బుధవారం పిలుపునిచ్చారు. 2014 నుంచి ఇప్పటి వరకు దేశంలో 93 కంటే ఎక్కువ పరీక్ష పేపర్ లీజేకీ ఘటనలు జరిగాయన్నారు. దీని వల్ల 6కోట్లకు పైగా యువత ప్రభావితమయ్యారని ఆరోపించారు. తాజా నీట్?-యూజీ పేపర్ లీకేజీల్లో సీనియర్ నాయకుల ప్రమేయం ఉందనే అర్థం వచ్చేలా కేజ్రీవాల్ మాట్లాడారు. కేసును దర్యాప్తు చేస్తున్న సీబీఐ ఏవైనా దిద్దుబాటు చర్యలు తీసుకోగలదా? అని జెన్?-జీని ప్రశ్నించారు.

"2014లో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 93 పేపర్ లీకేజీ ఘటనలు జరిగాయి. వాటిలో మెజారిటీ పేపర్ లీకేజీలు రాజస్థాన్, యూపీ, ఉత్తరాఖండ్?, గుజరాత్? లాంటి బీజేపీ ప్రభుత్వాలున్న రాష్ట్రాల్లోనే జరిగాయి. దీనివల్ల 6 కోట్ల మంది యువత నష్టపోయారు. అయితే ఈ రాష్ట్రాల్లో, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాలు ఉండడం కేవలం యాదృచ్ఛికం కాదు. ఇటీవలి నీట్ పేపర్ లీకేజీకి రాజస్థాన్ కేంద్ర బిందువుగా మారిందని పలు నివేదికలు చెబుతున్నాయి. ఇది ఒక అనుమానాన్ని కలిగిస్తోంది. ఈ కేసులో వారి నాయకుల ప్రమేయం ఉందా? అదే నిజమైతే, సీబీఐ మాత్రం ఏం చేయగలదు? నేను జెన్?-జీని ఓ విషయం అడగాలని అనుకుంటున్నాను. ఇది ఇలాగే కొనసాగాలా? నేపాల్?, బంగ్లాదేశ్?లో జెన్?-జీ యువత రోడ్లపైకి వచ్చి వారి ప్రభుత్వాలనే మార్చగలిగినప్పుడు, మన యువత ఈ పేపర్ లీకేజీ ఘటనలో ప్రమేయం ఉన్న మంత్రులను జైలుకు పంపలేరా? మీపై నాకు పూర్తి నమ్మకం ఉంది. పేపర్ లీకేజీ విషయంలో ప్రమేయం ఉన్నవారిని నిలదీయండి. వారిని జైలుకు పంపండి. రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలపండి. ఈ నీచమైన ఆటను ముగించండి."




**నీట్-యూజీ పరీక్షా విధానంలో సంస్కరణలు!**

నీట్-యూజీ నిర్వహణలో గల వ్యవస్థాగత వైఫల్యాలను చూపుతూ, పరీక్షా విధానంలో సంస్కరణలు కోరుతూ ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ (ఫైమా) సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అంతేకాదు, ఎన్?టీఏ స్థానంలో మరింత పటిష్టమైన, స్వయంప్రతిపత్తి గల సంస్థను ఏర్పాటు చేయాలని కోరింది. నీట్-యూజీ రీటెస్ట్‌ను పర్యవేక్షించడానికి రిటైర్డ్? సుప్రీంకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన, సైబర్ సెక్యూరిటీ, ఫోరెన్సిక్? నిపుణులతో కూడిన ఒక ఉన్నత స్థాయి పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయాలని ఫైమా విజ్ఞప్తి చేసింది.

**ఇంతకీ ఏం జరిగింది?**

మే 3న జరిగిన నీట్?-యూజీ పరీక్షను ఎన్?టీఏ రద్దు చేసింది. ఎందుకంటే అంతకు ముందే ఆ పేపర్ వాట్సాప్? ద్వారా లీక్ అయినట్లు వార్తలు వచ్చాయి. ప్రాథమిక దర్యాప్తులో అది వాస్తవమేనని తెలిసిందని, అందుకే పరీక్షను రద్దు చేసినట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తెలిపింది. మరోవైపు ఈ కేసు దర్యాప్తును కేంద్రం సీబీఐకు అప్పగించింది. మరోవైపు మే 2026 పరీక్ష కోసం అభ్యర్థులు నమోదు చేసుకున్న రిజిస్ట్రేషన్ డేటా, వివరాలు, ఎంచుకున్న పరీక్ష కేంద్రాలు మార్చుకోవాల్సిన అవసరం లేదని, రీటెస్ట్?కు అవి సరిపోతాయని ఎన్?టీఏ స్పష్టం చేసింది. అంతేకాదు పరీక్ష ఫీజు రీఫండ్ చేస్తామని, త్వరలో నిర్వహించనున్న నీట్?-యూజీ పరీక్షను పూర్తి ఉచితంగా నిర్వహిస్తామని, అదనపు రుసుములు వసూలు చేయమని పేర్కొంది. అయితే ఈ పరీక్ష తేదీల వివరాలు విడిగా మరోసారి చెబుతామని వెల్లడించింది. రీక్ష రద్దు వల్ల అభ్యర్థులు, వారి తల్లిదండ్రులకు కలిగే ఇబ్బందిని గుర్తించామన్న ఎన్‌టీఏ, సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మవద్దని, అధికారిక సమాచారాన్ని మాత్రమే అనుసరించాలని సూచించింది. మన దేశం వైద్యవిద్య కోసం అంటే, ఎంబీబీఎస్, బీడీఎస్ సహా ఇతర అండర్? గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నీట్-యూజీ పరీక్ష నిర్వహిస్తారు. కాగా ఈ పరీక్షను మే 3న పెన్ అండ్ పేపర్ మోడ్‌లో నిర్వహించారు. భారతదేశంలోని 551 నగరాలు, విదేశాల్లోని 14 నగరాల్లో మొత్తం 5400 కంటే ఎక్కువ కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు సుమారు 22.79 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. పేపర్ లీక్ అయిన నేపథ్యంలో వీరు మళ్లీ పరీక్ష రాయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## నీట్ యూజీ పేపర్ లీక్ కేసులో అరెస్టుల పరంపర

నీట్ యూజీ పేపర్ లీక్ కేసులో అరెస్టుల పరంపర కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించిన సీబీఐ, ఐదుగురు నిందితులను అరెస్టు చేసింది. అంతకుముందు, మహారాష్ట్రలో ఓ మహిళను అరెస్ట్ చేసిన పోలీసులు ఆమెను సీబీఐకి అప్పగించారు. మరోవైపు చీూా తీరును నిరసిస్తూ ఢిల్లీలో ఏబీవీపీ కార్యకర్తలు భారీ ఆందోళనకు దిగడంతో ఉద్రిక్తత నెలకొంది. నాశిక్‌కు చెందిన శుభం ప్రశ్నాపత్రం కోసం 10 లక్షలు వెచ్చించాడని, దాన్ని 15 లక్షలకు అమ్ముకున్నట్లు తెలుస్తోంది.

**మహిళ అరెస్ట్- సీబీఐ అధికారులకు అప్పగింత**

నీట్ ప్రశ్నాపత్రం లీక్ కేసులో మహారాష్ట్రలోని బిబ్వేవాడి ప్రాంతానికి చెందిన మహిళను పోలీసులు అరెస్టు చేశారు. ఆమెను చాలాసేపు ప్రశ్నించిన తర్వాత సీబీఐ అధికారులకు అప్పగించారు. అయితే పేపర్ లీక్ వ్యవహారంలో ఆమె పాత్ర ఏంటన్న వివరాలను పోలీసులు వెల్లడించలేదు. తమకు వచ్చిన సమాచారం మేరకు ఆ మహిళను అరెస్టు చేశామన్న పోలీసులు, ఈ కేసును సీబీఐ దర్యాప్తు చేస్తున్నందున వారికే అప్పగించినట్లు తెలిపారు.

**ఏబీవీపీ, కాంగ్రెస్ శ్రేణుల ఆందోళన**

మరోవైపు పేపర్ లీక్ ఘటనను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఢిల్లీలోని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కార్యాలయం వెలుపల ఏబీవీపీ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. చీూాకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోటీ పరీక్షల నిర్వహణలో పారదర్శకతన ఉండేలా చర్యలు తీసుకోవాలని నినదించారు. ఈ క్రమంలో ూాదీవూ సభ్యులు ఎన్టీయే కార్యాలయం లోపలికి వెళ్లేందుకు యత్నించడం ఉద్రిక్తతలకు తావిచ్చింది. బారికేడ్ల పైకి ఎక్కినవారిని పోలీసులు వెనక్కి లాగి పడేశారు. శాస్త్రి భవన్ వెలుపల కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనలు నిర్వహించారు. 22 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని చీూఖ× కార్యకర్తలు మండిపడ్డారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాలని, చీూాను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

**రూ. 10 లక్షలు పెట్టి ప్రశ్నాపత్రం కాపీని కొనుగోలు**

నీట్ పేపర్ లీక్ కేసులో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చాయి. పుణెకు చెందిన ఓ వ్యక్తి నుంచి నాశిక్‌కు చెందిన శుభం ఖైర్నార్ 10 లక్షలు పెట్టి ప్రశ్నాపత్రం కాపీని కొన్నట్లు తెలిపారు. ఆ కాపీని 15 లక్షలకు హరియాణా వాసికి శుభం అమ్ముకున్నాడు. అనంతరం పేపర్ సెట్‌లు హరియాణా, రాజస్థాన్‌లోని పెద్ద కోచింగ్ సెంటర్లతో పాటు జమ్మూకశ్మీర్, బిహార్, కేరళకు కూడా వెళ్లినట్లు తెలుసుకున్నారు. వీటిని ఎన్‌క్రిప్టెడ్ మెసేజింగ్ యాప్‌ల ద్వారా అమ్మినట్లు గుర్తించారు.

**పరీక్షకు 45 గంటల ముందే పేపర్ లీక్**

కాగా పరీక్షకు 45 గంటల ముందే పేపర్ లీక్ అయింది. ఈ లీక్ అయిన పేపర్‌లోని 108 కెమిస్ట్రీ ప్రశ్నలలో 45, 204 బయాలజీ ప్రశ్నలలో 90 అసలైన పరీక్షా పత్రంతో సరిపోలాయి. సికార్‌లోని కొందరు ఉపాధ్యాయుల చొరవతో వ్యవహారం బయటపడింది. సికార్ పోలీసులు కేసు నమోదు చేయకపోవడంతో వారు చీూాకు మెయిల్ పంపారు. ఎన్టీయే ఇచ్చిన సమాచారంతో ఇంటెలిజెన్స్ బ్యూరో రంగంలోకి దిగింది. ఈ విషయంపై దర్యాప్తు చేయాలని రాజస్థాన్ స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్- ూా+ను ఐబీ ఆదేశించింది. పేపర్ లీక్ నిజమే అని ఎస్‌వోజీ తెలపడంతో ఎన్టీయే పరీక్ష రద్దు నిర్ణయం తీసుకుంది. ఈ కేసులో ఇప్పటివరకు ప్రధాన నిందితులు మనీష్, రాకేష్ మంద్వారియాతో సహా రాజస్థాన్‌లో 15 మంది అరెస్టు ూా+ అరెస్టు చేసింది.

## బలపరీక్షలో నెగ్గిన విజయ్

తమిళనాడులో నూతనంగా కొలువుదీరిన విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వం విశ్వాస పరీక్షలో గట్టెక్కింది. విజయ్‌కు అనుకూలంగా 144 ఓట్లు, వ్యతిరేకంగా 22 ఓట్లు వచ్చాయి. పీఎంకే, బీజేపీకి చెందిన మొత్తం ఐదుగురు ఎమ్మెల్యేలు తటస్థంగా నిలిచారు. విజయ్ ప్రభుత్వం బల పరీక్షలో నెగ్గినట్టు స్పీకర్ జేజణ ప్రభాకర్ ప్రకటించారు. మే 13వ తేదీలోగా మెజారిటీ నిరూపించుకోవాలని గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ ఆదేశించిన నేపథ్యంలో బుధవారం 'ఫ్లోర్ టెస్ట్' నిర్వహించారు. విశ్వాస పరీక్షపై తీర్మానాన్ని సీఎం విజయ్ ప్రవేశపెట్టారు. తమిళనాడు అసెంబ్లీ చర్చ సందర్భంగా తొలుత మాట్లాడిన కాంగ్రెస్ సభ్యులు తాము విజయ్‌కు మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించారు. విజయ్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తీసుకున్న తొలి మూడు నిర్ణయాలపై హర్షం వ్యక్తం చేశారు. ఆ తర్వాత వాపక్షాలు విజయ్‌కు మద్దతు ప్రకటించాయి. సీఎం విజయ్ ప్రమాణస్వీకారానికి ముందు గవర్నర్ ఆర్లేకర్ పలుమార్లు తిరస్కరించిన తీరుపై సీపీఎం అభ్యంతరం వ్యక్తం చేసింది. తమిళనాడులో గవర్నర్ రూల్‌ను అడ్డుకోవాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. కేంద్ర ప్రభుత్వం తమిళనాడు హక్కులను కాలరాస్తోందని సీపీఐ ఆరోపించింది. విజయ్ ఐదేళ్లపాటు కొనసాగాలని వీసీకే ఆశాభావం వ్యక్తం చేసింది. అయితే ఓఎస్?డీగా వ్యక్తిగత జ్యోతిష్యుడిని విజయ్ నియమించడంపై అభ్యతరం వ్యక్తం చేసింది. విజ్ఞానశాస్త్రానికి సీఎం అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది. ఏఎంఎంకే బహిష్కృత ఎమ్మెల్యే కామరాజు సైతం విజయ్‌కు మద్దతు ఇచ్చారు. ఒక్క ఎమ్మెల్యే ఉన్న డీఎండీకే సైతం విజయ్‌కు మద్దతు తెలిపింది.

**డీఎంకే వాకౌట్**

డీఎంకేతో పాటు అన్నాడీఎంకే పళనిస్వామి వర్గం వ్యతిరేకించాయి. బలపరీక్షకు ముందుగానే విజయ్, తమిళనాడు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని డీఎంకే నేత ఉధయనిధి స్టాలిన్ ఆరోపించారు. 65 శాతం తమిళనాడు ఓటర్లు విజయ్‌కి వ్యతిరేకంగా ఓటు వేశారని పేర్కొన్నారు. తమ కూటమి పక్షాలతోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎలా నెరవేరుస్తారని విజయ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తమిళనాడులో రీల్ ప్రభుత్వం కాకుండా రియల్ ప్రభుత్వం ఉండాలని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఓటింగ్‌కు దూరంగా ఉంటామని చెబుతూ 59 ఎమ్మెల్యేలు ఉన్న డీఎంకే వాకౌట్ చేసింది.

## పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా రంగసామి ప్రమాణం

కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో ఎన్‌డీఏ ప్రభుత్వం కొలువుతీరింది. ఎన్?డీఏ కూటమిలోని ఆల్ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్ (ఏఐఎన్ఆర్‌సీ) అధినేత ఎన్ రంగసామి ఐదోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. లోక్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ గవర్నర్ కే కైలాస్‌నాథన్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆయనతో పాటు ఇద్దరు మంత్రులు కూడా ప్రమాణం స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, ఎంపీ మన్సుఖ్ మాండవీయా అధిష్ఠాన ఇన్‌ఛార్జి నిర్మల్‌కుమార్ సురానా తదితరులు పాల్గొన్నారు. ఎన్నార్ కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు, బీజేపీ ఎమ్మెల్యే నమశ్శివాయం మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే యానాం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మల్లాడి కృష్ణారావు తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు. మొత్తం 30 అసెంబ్లీ స్థానాల్లో ఏఐఎన్ఆర్ కాంగ్రెస్ కూటమి 18 స్థానాల్లో విజయం సాధించింది. ఏఐఎన్ఆర్ కాంగ్రెస్ 12, బీజేపీ 4, అన్నాడీఎంకే, ఎల్‌జేకే చెరో ఒక స్థానంలో గెలుపొందాయి. ఇక డీఎంకే, కాంగ్రెస్ కూటమి 6 సీట్లు, టీవీకే, స్వతంత్రులు చెరో మూడు స్థానాల్లో విజయం సాధించాయి.

**సింపుల్ లైఫ్‌స్టైల్‌తో రంగసామి**

పుదుచ్చేరిలోని తిలాస్‌పేట్టైలో 1950 ఆగస్టు 4న జన్మించిన రంగసామి, వాణిజ్యం, న్యాయశాస్త్రంలో డిగ్రీ చేశారు. కామరాజర్ అనుచరుడు. నటుడు శివాజీ గణేశన్‌కి వీరాభిమాని. ఇక రంగసామి హంగూ ఆర్భాటాలకు దూరంగా ఉంటూ సాధారణంగా జీవిస్తుంటారు. అవివాహితుడైన రంగసామి ఆయనది సింపుల్ లైఫ్‌స్టైల్. తురచూ బైక్?పై ప్రయణిస్తుంటారు. కాస్త ఖాళీ దొరికితే టెన్నిస్ ఆడుతూ కనిపిస్తారు. అందరి మధ్యా ఉంటూ క్రికెట్ చూడటం ఆయనకు బాగా ఇష్టం.

**1990లో రాజకీయాల్లోకి ఎంట్రీ**

పుదుచ్చేరి మాజీ మంత్రి పెట్టా పెరుమాళ్‌కు సహాయకుడిగా రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించారు. అలా 1990 ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున తట్టంచావడి నంచి పోటీ చేయడంతో రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. కానీ ఆ ఎన్నికల్లో 989 ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆ తర్వాత 1991, 1996, 2001, 2006 ఎన్నికల్లో అదే స్థానం నుంచి గెలుపొందారు. 1991లో మంత్రిగా, 2001, 2006లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. కాంగ్రెస్‌లో అంతర్గత సమస్యల కారణంగా 2008లో పదవికి రాజీనామా చేశారు. ఇక రంగసామి 2011 ఫిబ్రవరిలో ఆలిండియా ఎన్నార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించి, అదే ఏడాది శాసనసభ ఎన్నికల్లో మూడోసారి ముఖ్యమంత్రి అయ్యారు. పార్టీ ప్రారంభించిన 48 రోజులకే ఆయన అధికారంలోకి వచ్చారు.

# ప్రపంచంలో ప్రతి ముగ్గురు వైద్యుల్లో ఒకరు ఇక్కడి నుంచే ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

శంకుస్థాపన చేశారు. అమరావతిలో కిమ్స్ ఆస్పత్రి, స్కిల్ వర్సిటీకి 23 ఎకరాలను సీఆర్‌డీఏ కేటాయించింది. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్?, మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ గంటి హరీష్, పలువురు నేతలు పాల్గొన్నారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో వైద్యసేవలో లక్ష మంది సేవలు అందించే విధంగా తయారు చేయాలని, ప్రపంచంలో ప్రతి ముగ్గురు వైద్యుల్లో ఒక్కరు ఇక్కడి నుంచే ఉండాలని అన్నారు. అలానే 1000 మంది ట్రైనీలను సిద్ధం చేస్తామని వెల్లడించారు. ఐబీఎం, టీసీఎస్, ఎల్‌అండ్‌టీ కలిసి పని మట్నదలుపెట్టారని తెలిపారు. డిసెంబర్ నాటికి భారత్‌కు క్వాంటం కంప్యూటింగ్‌కు చిరునామాకు అమరావతి అవుతుందని రెండేళ్లలో ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు అమరావతి నుంచి సరఫరా చేస్తామని వెల్లడించారు. అలానే విదేశాలపై ఆధారపడకుండా అందరూ కరెంట్ ఉత్పత్తి తయారు చేసుకోవాలని అన్నారు. రూ.2.40కే యూనిట్ కరెంట్ ఉత్పత్తి చేస్తున్నామని కరెంట్ ఛార్జీలు తగ్గుస్తున్నామని సీఎం వివరించారు.

**లక్ష మందికి స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ**

సంపద సృష్టించడం చాలా సులభమని సీఎం అన్నారు. హైదరాబాద్ దేశానికి మెడికల్ హబ్‌గా తయారైందని కొనియాడారు. లక్ష మందికి స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇస్తామని వెల్లడించారు. వైద్యులు కూడా ఏఐని నేర్చుకుంటున్నారని చెప్పారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ పాలనలో జరిగిన అరాచకం గతంలో ఎప్పుడూ చూడలేదని సీఎం చంద్రబాబు తెలిపారు. లక్ష మందికి ఉద్యోగాలు ఇవ్వాలనేదే కూటమి ప్రభుత్వ ఆలోచన అని సీఎం స్పష్టం చేశారు. 2027 మే 13న కిమ్స్ ఆస్పత్రిని ప్రారంభిస్తామని వెల్లడించారు. 2028 ఆగస్టు 15 కంటే ముందే విశాఖలో గూగుల్ ఆపరేషన్‌లు ప్రారంభిస్తుందని అలానే 2028 డిసెంబర్‌లోపు ఫేస్ 1 పూర్తి చేయాలని ఆర్సెల్లార్ మిత్తల్‌కు ఆదేశాలు ఇచ్చామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

"ట్రూఅప్ ఛార్జీలు వసూలు చేయకుండా చర్యలు తీసుకున్నాం. ప్రపంచంలో అనేక మార్పులు వస్తున్నాయి. వైద్యుల కంటే నర్సులకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. రాష్ట్రంలో ఆరోగ్యానికి రూ.20 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. యూరియా వేసి పంటలు పండిస్తున్నారు. అందరి ఆరోగ్యం కాపాడే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుంది. భవిష్యత్తులో వర్క్ ఫ్రం హోం వస్తుంది.. ప్రభుత్వంలో కూడా తీసుకొస్తాం. పది కార్లతో కాన్వాయ్‌గా రావడం ఫ్యాషనైంది సెక్యూరిటీ అర్థవంతంగా ఉండాలి. ప్రతి ఇంటిపై సోలార్ పెట్టుకోండి విద్యుత్ ఛార్జీలు చెల్లించే అవసరం ఉండదు. సోలార్ ఏర్పాటు చేసుకునేవారికి సబ్సిడీ కూడా అందిస్తున్నాం."– చంద్రబాబు, ముఖ్యమంత్రి

**విశ్వనగరంగా విశాఖ**

రాజధానికి భూములిచ్చిన రైతులకు అండగా ఉంటామని ఫేజ్–2కు పిలుపునిస్తే రైతులు ముందుకొచ్చారని సీఎం అన్నారు. రాబోయే 20 ఏళ్లలో ప్రపంచంలోనే గొప్పదైన నగరంగా అమరావతి నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒక్క అమరావతిపైనే శ్రద్ధ పెట్టట్లేదని విశాఖను విశ్వనగరంగా చేస్తున్నామని వివరించారు. రాయలసీమను రతనాల సీమగా మారుస్తున్నామని అక్కడికి అనేక పరిశ్రమలు వస్తున్నాయని వెల్లడించారు. ఏరో స్పేస్ హబ్‌గా అనంతపురం, టెక్నాలజీ హబ్‌గా రాయలసీమ తయారవుతోందని అన్నారు. తిరుపతిలో ఏరో స్పేస్ సిటీ, కర్నూలులో డ్రోన్ సిటీ వస్తోందని తెలిపారు. అలానే శ్రీసిటీ ఇండస్ట్రియల్ హబ్‌గా తయారైందని సీఎం తెలిపారు. అరకు, పాపికొండలు, గండికోట వంటి ప్రదేశాలు ఉన్నాయని గోవాను మించిన టూరిజం కేంద్రంగా సూర్యలంక మారుతుందని చెప్పారు. ప్రధాని ఇచ్చిన పిలుపుపై యువతలో ఆలోచన రావాలని అలానే మోదీ ప్రకటించిన పొదుపు చర్యలను ప్రతి ఒక్కరూ పాటించాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ఒకట్రెండు రోజుల్లో దీనిపై ప్రభుత్వ పరంగా ఓ కార్యాచరణ ప్రకటిస్తామని వెల్లడించారు. యుద్ధ పరిస్థితుల వల్ల దేశంపై పలు విధాలుగా భారం పడుతోందని సీఎం చంద్రబాబు అన్నారు. ఇలాంటి క్లిష్ట సమయాల్లో ప్రభుత్వాలతో పాటు పౌరులు కూడా బాధ్యతగా ఉండాలని సూచించారు. పెట్రోలు, డీజిల్ వినియోగం తగ్గించడం ద్వారా విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుందని వివరించారు. అలానే బంగారం ఉత్పత్తి ప్రాజెక్టు రాష్ట్రంలో త్వరలోనే ప్రారంభం కాబోతోందని సీఎం వెల్లడించారు.

# వైద్యఆరోగ్యశాఖ ప్రక్షాళన...

## 51 మంది డిస్మిస్, 33 మందికి మెమోలు


**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ మంత్రి సత్యకుమార్ యాదవ్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన వైద్య పరికరాల కొనుగోళ్లలో భారీగా అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు రావడంతో, వీటిపై సమగ్ర విచారణకు ఆయన ఆదేశించారు. ప్రజారోగ్యంతో ముడిపడి ఉన్న శాఖలో అక్రమాలకు తావులేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వైద్య పరికరాల సేకరణలో ఇకపై ఎటువంటి అవకతవకలకు ఆస్కారం ఉండకూడదని మంత్రి హెచ్చరించారు. కొనుగోళ్ల ప్రక్రియలో సమగ్ర సంస్కరణలు తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. టెండర్ల దగ్గర నుండి డెలివరీ వరకు ప్రతి దశలోనూ పారదర్శకత ఉండాలని, దీని కోసం అత్యాధునిక విధానాలను అమలు చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా చూడడమే లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. శాఖలోని క్షేత్రస్థాయి సిబ్బంది పడుతున్న ఇబ్బందులపై మంత్రి ప్రత్యేక శ్రద్ధ చూపారు. వైద్య సిబ్బందికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న సర్వీసు పరమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కార్యదర్శి సౌరభ్ గౌరవ్‌కు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఉద్యోగులు ఆందోళన చెందకుండా, వారి సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని, దీనివల్ల ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. త్వరలో చేపట్టబోయే సాధారణ బదిలీల ప్రక్రియపై మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. బదిలీలు ఎటువంటి పైరవీలకు తావులేకుండా, అత్యంత సజావుగా సాగాలని స్పష్టం చేశారు. అర్హత కలిగిన ప్రతి ఉద్యోగికి న్యాయం జరిగేలా బదిలీల షెడ్యూల్ రూపొందించాలని, ఈ ప్రక్రియలో ఎక్కడా చిన్నపాటి అవాంతరాలు కూడా ఎదురుకాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

**సొంత వ్యాపకాలతో డ్యూటీలకు గైర్హాజరు**

మరో వైపు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) పరిధిలోని ప్రభుత్వ వైద్య కళాశాలలు, బోధనాసుపత్రుల్లో పనిచేస్తున్న 51 మంది వైద్యులను విధుల నుంచి తొలగించినట్లు మంత్రి తెలిపారు. వీరిలో 8 మంది అసోసియేట్ ప్రొఫెసర్లు, 41 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఇద్దరు ట్యూటర్లు ఉన్నారని పేర్కొన్నారు. ఏపీ సివిల్ సర్వీసెస్ కండక్ట్ రూల్స్ ప్రకారం ఏడాదికిపైగా విధులకు గైర్హాజరవుతున్న వారిని ఉద్యోగానికి రాజీనామా చేసినట్లుగా పరిగణించి చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందని మంత్రి సత్యకుమార్ తెలిపారు. అయితే నేరుగా చర్యలు తీసుకోకుండా ముందుగా సంజాయిషీ నోటీసులు ఇచ్చి సమయం కూడా ఇచ్చామని వివరించారు. అయినప్పటికీ స్పందించకపోవడంతో చివరకు తొలగింపు చర్యలు తీసుకున్నామన్నారు. విధుల నుంచి తొలగించిన వారిలో కొందరు చాలా కాలంగా ఆస్పత్రులకు రాకపోవడం బయటపడింది. ఆంధ్ర వైద్య కళాశాలకు చెందిన ఓ అసోసియేట్ ప్రొఫెసర్ 2020 ఫిబ్రవరి నుంచి విధులకు హాజరుకావడం లేదని అధికారులు గుర్తించారు. మరికొందరు 2022 నుంచి కూడా విధులకు దూరంగా ఉన్నట్లు తేలింది. ట్యూటర్లలో ఒకరు ఏకంగా ఏడేళ్లుగా విధులకు రాకపోవడం సంచలనంగా మారింది. కడప, అనంతపురం, ఒంగోలు, తిరుపతి, విజయవాడ, కాకినాడ, విశాఖపట్నం, విజయనగరం, రాజమహేంద్రవరం, ఏలూరు, నెల్లూరు, మార్కాపురం ప్రభుత్వ వైద్య కళాశాలలకు చెందిన వైద్యులు ఈ జాబితాలో ఎక్కువగా ఉన్నారు. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం.. కొందరు వైద్యులు సొంత వ్యాపకాలు, ప్రైవేట్ ప్రాక్టీసులు చూసుకుంటూ ప్రభుత్వ విధులకు దూరంగా ఉన్నట్లు గుర్తించారు. గత ప్రభుత్వ హయాంలో ఇలాంటి పరిస్థితులు ఎక్కువగా ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. రెగ్యులర్ నియామకాల ద్వారా ప్రభుత్వ సేవల్లో చేరినప్పటికీ.. కొందరు ఆస్పత్రులకు రాకుండా వేతనాలు పొందుతున్నారన్న ఫిర్యాదులు చాలా కాలంగా వస్తున్నాయి. దీనివల్ల బోధనాసుపత్రుల్లో వైద్య సేవలు దెబ్బతింటున్నాయని ప్రభుత్వం భావించింది. ప్రత్యేకంగా మెడికల్ కాలేజీల్లో అధ్యాపకుల కొరత కారణంగా విద్యార్థులు, రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నివేదికలు రావడంతో ప్రభుత్వం కఠిన చర్యలకు దిగింది. వైద్యులు విధులకు హాజరుకాకపోవడంపై మంత్రి సీరియస్ కావడంతో డీఎంఈ అధికారులు పూర్తి స్థాయి తనిఖీలు చేపట్టారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వైద్య కళాశాలల నుంచి హాజరు వివరాలు తెప్పించారు. ఎవరు ఎంతకాలంగా విధులకు దూరంగా ఉన్నారు? ఎవరికి నోటీసులు ఇచ్చారు? ఎవరెవరు స్పందించారు? అనే అంశాలపై ప్రత్యేక జాబితా సిద్ధం చేశారు. తర్వాత నిబంధనల ప్రకారం తొలగింపు ప్రక్రియ చేపట్టారు. మరో ముగ్గురు ప్రొఫెసర్లపై కూడా చర్యలు ప్రస్తుతం తొలగించిన 51 మందిలో ప్రొఫెసర్లు లేరు. అయితే దీర్ఘకాలంగా విధులకు దూరంగా ఉన్న ముగ్గురు ప్రొఫెసర్లపై కూడా త్వరలో చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. మొత్తం ఐదుగురు ప్రొఫెసర్లు దీర్ఘకాలంగా గైర్హాజరైనట్లు గుర్తించగా.. నోటీసుల తర్వాత ఇద్దరు తిరిగి విధుల్లో చేరినట్లు సమాచారం. మిగిలిన ముగ్గురిపై చర్యలకు రంగం సిద్ధమవుతోందిఇంకా ఏడాది పూర్తి కాకపోయినా దీర్ఘకాలంగా విధులకు రాని మరో 33 మంది వైద్యులకు ఛార్జిమెమోలు జారీ చేశారు. వీరిలో ఇద్దరు అసోసియేట్ ప్రొఫెసర్లు, 31 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉన్నారు. ఇప్పటికే 11 మంది వైద్యులు నోటీసుల తర్వాత తిరిగి విధుల్లో చేరినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన వారు కూడా వెంటనే హాజరుకాకపోతే.. ఏడాది గడువు దాటిన తర్వాత వారిపైనా ఉద్వాసన చర్యలు తప్పవని స్పష్టం చేస్తున్నారు. "బాధ్యతారాహిత్యాన్ని ఉపేక్షించం" విధుల నిర్వహణలో అలక్ష్యం, నిర్లక్ష్యం సహించబోమని మంత్రి సత్యకుమార్ యాదవ్ హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేసే వైద్యులు ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉంటారని.. ఇష్టానుసారంగా విధులకు దూరంగా ఉండటం తీవ్రమైన విషయం అని పేర్కొన్నారు. "ప్రభుత్వ సేవలో ఉంటూ విధులకు హాజరుకాకపోవడం అనేది చిన్న విషయం కాదు. రోగులకు నష్టం జరిగితే దానికి బాధ్యత ఎవరు వహిస్తారు? బాధ్యతారాహిత్యాన్ని ప్రభుత్వం ఉపేక్షించే పరిస్థితి లేదు" అని మంత్రి స్పష్టం చేశారు. ఒకవైపు గైర్హాజరు వైద్యులపై చర్యలు తీసుకుంటూనే.. మరోవైపు ఖాళీల భర్తీపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టింది. జీరో వేకెన్సీ పాలసీ కింద వెంటనే నియామకాలు చేపట్టే దిశగా చర్యలు తీసుకుంటోంది. బోధనాసుపత్రుల్లో వైద్యులు, అధ్యాపకుల కొరత లేకుండా చూడాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే పలు పోస్టుల భర్తీ ప్రక్రియ వేగవంతం చేసినట్లు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ తాజా చర్యలతో బోధనాసుపత్రుల్లో డ్యూటీలకు గైర్హాజరు అయ్యే వైద్యుల్లో ఆందోళన మొదలైనట్లు తెలుస్తోంది. ఇకపై విధులకు డుమ్మా కొడితే కఠిన చర్యలు తప్పవన్న సంకేతాన్ని ప్రభుత్వం స్పష్టంగా ఇచ్చిందని వైద్య వర్గాలు భావిస్తున్నాయి.

# మురిగిపోతున్న కేంద్రనిధులు

**విజయవాడ :** కేంద్ర నిధులను సకాలంలో వినియోగించకపోవటంతో ఏపీ భారీగా నష్టపోయింది. 2025–26 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రాయోజిక పథకాల ద్వారా కేంద్రం ఏపీకీ రూ.15031 కోట్లు కేటాయించింది. అయితే ఇందులో కేవలం 9980 కోట్లు మాత్రమే వినియోగించుకున్నారు. సకాలంలో సక్రమంగా వినియోగించుకోకపోవటంతో రూ.5000 కోట్లకుపైగా నిధులు మురిగిపోయాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ శాఖలు కేంద్ర నిధులను సకాలంలో వినియోగించుకోవాలని ప్రభుత్వం అధికారులకు స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వ నిధులను సక్రమంగా వినియోగించుకోకపోవటంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారీగా నష్టపోయింది. 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ప్రాయోజిక పథకాలు (సీఎస్ఎస్) కింద అందిన నిధులలో సక్రమంగా వినియోగించని కారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రూ.5000 కోట్లకు పైగా కోల్పోయింది. ఈ నేపథ్యంలో కేంద్ర నిధులను సకాలంలో వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ శాఖలు, జిల్లా యంత్రాంగాలను ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను సమర్ధవంతంగా వినియోగించటంపై దృష్టి పెట్టాలని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రిన్సిపల్ సెక్రటరీలను ఆదేశించారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం 79 పథకాల కింద రాష్ట్రానికి రూ.15,031 కోట్లు కేటాయించింది. అయితే ఇందులో కేవలం రూ. 9980 కోట్లను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకుంది. 2025 – 26 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ఏపీకి రూ.15,031 కోట్లు కేటాయించిందన్న ఏపీ ఆర్థికశాఖ కార్యదర్శి రొనాల్డ్ రాస్.. ఇందులో రూ. 11,465 కోట్లు విడుదల చేసిందన్నారు. కేంద్రం చేసిన మొత్తం కేటాయింపులో దాదాపు 76 శాతానికి సమానంగా వెల్లడించారు. కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా నిధులు సకాలంలో విడుదలైనప్పటికీ, రాష్ట్రం కేవలం రూ. 9,980 కోట్లను మాత్రమే వినియోగించుకోగలిగిందని.. పలు పరిపాలనా, సాంకేతిక కారణాల వల్ల నిధుల గడువు ముగిసిందని వివరించారు. బడ్జెట్ అంచనాల్లో మార్పులు, నాలుగో త్రైమాసికంలో నిధులు విడుదల కాకపోవటం, కొన్ని శాఖలలో తక్కువగా నిధుల వినియోగం, కేంద్రానికి పంపించిన బిల్లుల తిరస్కరణ వంటి కారణాలతోనే నిధులు కోల్పోయినట్లు వెల్లడించారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉందని.. ఇలాంటి లోపాలు జరగకూడదని అధికారులను హెచ్చరించారు. అలాగే, ఖర్చులను నిశితంగా పర్యవేక్షించడం, బిల్లులను సకాలంలో సమర్పించడం తప్పనిసరని స్పష్టం చేశారు. ఇక నిధుల వినియోగంలో న్యాయ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్



శాఖలు, ఉన్నత విద్య విభాగం ముందున్నాయి. జిల్లాల సంగతికి వస్తే అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి జిల్లాలు 99 శాతం నిధుల వినియోగంతో అన్నింటి కంటే ముందున్నాయి. ఇక అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, ఏలూరు జిల్లాలు నిధుల వినియోగంలో వెనుకబడ్డాయి. పెండింగ్‌లో ఉన్న నిధులలో అధిక భాగం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, ప్రధాన మంత్రి పోషణ, అంగన్‌వాడీ సంబంధిత పథకాలకు చెందినవేనని ఏపీ ఆర్థికశాఖ కార్యదర్శి రొనాల్డ్ రాస్ తెలిపారు. మార్చి 2026 చివరి వారంలో సమర్పించిన రూ. 828 కోట్ల విలువైన బిల్లులు సాంకేతిక లోపాల కారణంగా, కేంద్ర మంత్రిత్వ శాఖలలో నిధుల కొరత వల్ల తిరస్కరించారని వివరించారు.

## వార్షికాదాయం రూ.10 లక్షలు దాటితే నో గ్యాస్ సబ్సిడీ!

-మొదటిపేజీ తరువాయి

కంపెనీలు షాక్ ఇచ్చేలా ఉన్నాయి. కొన్ని రోజులుగా పన్ను వర్తించే వార్షికాదాయం రూ. 10 లక్షలు దాటిందని, దీంతో మీరు ఎల్పీజి సబ్సిడీకి అర్హులు కాదంటూ ఇండేన్, హెచ్?పీసీఎల్? వంటి ఆయిల్ కంపెనీల పేరుతో గ్యాస్ వినియోగదారుల ఫోన్లకు ఎస్ఎంఎస్‌లు వస్తున్నాయి. ఆయిల్ కంపెనీలు ఫోన్‌లకు పంపిన మెసేజ్‌లపై ఏడు రోజులలోగా వివరణ ఇవ్వకపోతే గ్యాస్ సబ్సిడీని నిలిపివేస్తామని హెచ్చరిస్తున్నాయి. ఓ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ (ఓఎంసీ) నుంచి పలువురు గ్యాస్ వినియోగదారులకు గ్రీవెన్స్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలనీ, లేదంటే 1800233555 టోల్‌ఫ్రీ నంబరును సంప్రదించాలని మే 10 నుంచే మెసేజ్‌లు వస్తున్నాయి. కుటుంబంలో ఎవరికైనా పన్నువర్తించేలా వార్షికాదాయం రూ. పది లక్షల దాటితే గ్యాస్ సబ్సిడీకి అర్హులు కాదని అది చెబుతుంది. ఒకవేళ మీ కుటుంబ వార్షికాదాయం రూ.10 లక్షలు లేకపోతే మీరు ఇదే టోల్?ఫ్రీ నంబరును సంప్రదించవచ్చు. మీ సమస్యను చెప్పవచ్చు. అపుడు మీ గ్యాస్ సబ్సిడీకీ అర్హత కోల్పోరు.

**ఆదాయపు పన్ను చెల్లించేవారికి సబ్సిడీ నిలిపివేత**

పశ్చిమాసియాలోని యుద్ధం వల్ల ఇతర దేశాల నుంచి జరిగే గ్యాస్ సరఫరాపై ప్రభావం పడింది. దీనివల్ల కమర్షియల్ గ్యాస్? ధరను మే 1 నుంచి ఆయిల్? మార్కెటింగ్ కంపెనీలు రూ.993 పెంచాయి. ఇలా 2026లో మొత్తం మూడుసార్లు పెంచాయి. పెరుగుతున్న నష్టాలను తగ్గించడానికి గ్యాస్ గృహ వినియోగదారుల్లో మొదట్లో ఆదాయపు పన్ను చెల్లించేవారికి సబ్సిడీని నిలిపివేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కేంద్రప్రభుత్వం వినియోగదారులకు డొమెస్టిక్ గ్యాస్? సిలిండర్లపై రూ. 40 సబ్సిడీ అందిస్తోంది.

**నేరుగా సబ్సిడీని ఆపేసేలా చర్యలు**

సబ్సిడీ నిలిపివేయడానికి ఓఎంసీలు ఐటీ రికార్డులను ఆధారంగా చేసుకుంటున్నాయి. గతంలో కేంద్ర ప్రభుత్వం "గివ్ ఇట్ అప్" పేరుతో స్వచ్ఛందంగా వారే గ్యాస్ సబ్సిడీని వదులుకోవాలని కోరింది. దీనికి పలువురు సహకరించి సబ్సిడీని వదులుకున్నారు. అయితే ప్రస్తుతం ఆయిల్ కంపెనీలే నేరుగా సబ్సిడీని ఆపేసేలా చర్యలు తీసుకుంటున్నాయి.

**వీరి రేషన్‌కార్డులు తొలగింపు**

కేంద్ర ప్రభుత్వం కొంతకాలం క్రితమే ఆదాయపు పన్ను చెల్లిస్తూ రేషన్? పొందుతున్న వారిపై ప్రత్యేక దృష్టి సారించింది. ఆదాయపు పన్ను చెల్లించే సమాచారాన్ని రేషన్?కార్డుదారుల ఆధార్ సంఖ్య, ఈకేవైసీ వివరాలతో విశ్లేషిస్తోంది. దీనితోపాటు ఆదాయపు పన్ను చెల్లించేవారి రేషన్?కార్డులను తొలగించే ప్రక్రియను మొదలుపెట్టింది. ప్రస్తుతం డొమెస్టిక్ గ్యాస్?లో సబ్సిడీని తీసే ప్రక్రియను ప్రారంభించింది.

**గ్యాస్ అందుబాటులో లేక ఇబ్బందులు**

కమర్షియల్ గ్యాస్ కొనుగోలు చేసే స్తోమత లేక చిరు వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. వ్యాపారాన్ని మూసివేసుకోవడమే మార్గంగా భావిస్తున్నారు. కొందరు ఇప్పటికే దుకాణాలు మూసేశారు. గ్యాస్?ను అధిక ధరలకు కొనుగోలు చేయలేక ప్రైవేటు హాస్టల్స్ యజమానులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పీజీ హాస్టల్స్?లో కట్టెల పొయ్యిపైనే వంటలు చేయాలని యజమానులు భావిస్తున్నారు.

**టిఫిన్‌లపై అధిక వసూలు**

గ్యాస్ కొరత కారణంగా దోశ, ఇడ్లీ, వడలపై అదనంగా రూ. 5 నుంచి రూ.10 వరకు ఎక్కువ నగదును వసూలు చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితికి ఒక్క టిఫిన్?కే రూ.45 నుంచి 50 ఖర్చు అవుతున్నాయి. టిఫిన్‌ల ధరలకు సామాన్య ప్రజలు బతకడం చాలా కష్టంగా ఉంది. కొన్ని కాలేజీలు, యూనివర్సిటీల్లో మెస్ ఛార్జీలు పెంచడం వల్ల నగదు ఇబ్బందిగా ఉంది విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. ఇలాగే కొనసాగితే చదువులు ఇక ముందుకు కొనసాగలేవంటూ వాపోతున్నారు.

## బ్యాంకర్లతో సమన్వయం చేసుకుని సైబర్ నేరాలు అరికట్టాలి

-మొదటిపేజీ తరువాయి


నుంచి 1930 టోల్ ఫ్రీ నెంబరుకు ఫిర్యాదులు వచ్చినట్టు అధికారులు వివరించారు.

**ఆర్థిక, సైబర్ నేరాలపై చర్యలు**

ప్రస్తుతం ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్ అతిపెద్ద ఆర్థిక నేరంగా మారిందని సీఎం దృష్టికి తెచ్చారు. ఏపీలో ఇప్పటి వరకూ సైబర్, ఆర్థిక నేరాల్లో 652 కోట్ల మేర కోల్పోయినట్టు అధికారులు తెలిపారు. సీఐడీ సైబర్ క్రైమ్ విభాగం– బ్యాంకర్లతో కలిసి 116 కోట్ల పైచిలుకు మొత్తాన్ని సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా కాపాడగలిగామని చెప్పారు. పిషింగ్, విషింగ్, క్రెడిట్, డెబిట్ కార్డు మోసాలు, ఆన్ లైన్ లోన్ ఫ్రాడ్స్ సహా డిజిటల్ అరెస్టుల్లో బాధితులు సొమ్మును కోల్పోతున్నట్టు వెల్లడించారు. బ్యాంకర్లతో సమన్వయం చేసుకుని సైబర్ నేరాలను అరికట్టేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో నివారణకు మరిన్ని చర్యలను తీసుకోవాలని సైబర్ నేరాలపై సాధారణ ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని సీఎం పేర్కొన్నారు. సైబర్, ఆర్థిక నేరాల నియంత్రణ కోసం రాష్ట్ర స్థాయిలో సీఐడీ సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ యూనిట్ పని చేస్తోందని అధికారులు సీఎంకి వివరించారు. విజయవాడ, విశాఖ, తిరుపతిలలో సైబర్ పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేశామని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. ఈ సమీక్షకు మంత్రి పయ్యావుల కేశవ్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, హోంశాఖ కార్యదర్శి కుమార్ విశ్వజిత్, సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్?లు హాజరయ్యారు. సమీక్షలో ఏపీ ఫోరెన్సిక్స్ సలహాదారు కెపీసీ గాంధీ, ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్, రాష్ట్రంలోని వివిధ బ్యాంకుల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వంటగ్యాస్, బియ్యం అక్రమ రవాణా, పెట్రోల్ నిల్వలపై నిఘా ఉంచాలి

-మొదటిపేజీ తరువాయి



అధికంగా ఉన్నా యని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సరిపడా నిల్వలు ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లోపం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని చోట్ల 5 వేలకు పైగా బుకింగ్స్ పెండింగ్‌లో ఉండటంపై అసహనం వ్యక్తం చేస్తూ, బాధ్యులైన డిస్ట్రిబ్యూటర్లపై అవసరమైతే సస్పెన్షన్ వేటు వేయాలని ఆదేశించారు.

**అక్రమ రవాణాపై పీడీ యాక్టు**

గ్యాస్ బుక్ చేసిన 4 నుంచి 5 రోజుల్లోనే వినియోగదారుడి ఇంటికి సిలిండర్ చేరేలా యంత్రాంగం పనిచేయాలన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రతి జిల్లాలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. గోదాములు, రేషన్ దుకాణాల నుంచే బియ్యం పక్కదారి పడుతున్నట్లు సమాచారం ఉందని, అక్రమాలకు పాల్పడే డీలర్లు, ఎంఎల్ఎస్ పాయింట్ల ఇన్‌చార్జిలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కేవలం 6ఏ కేసులు మాత్రమే కాకుండా, పోలీసు శాఖతో సమన్వయం చేసుకొని అక్రమ రవాణా మాఫియాపై పీడీ యాక్టు నమోదు చేయాలని ఆదేశించారు.

**సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశం**

పెట్రోల్ బంకుల వద్ద కృత్రిమ కొరత సృష్టించకుండా నిత్యం తనిఖీలు నిర్వహించాలని మంత్రి అధికారులకు సూచించారు. బంకుల్లో నిల్వలు ఉన్నాయని తెలిపేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించి ప్రజల్లో ధైర్యం నింపాలని అన్నారు. బల్క్ అమ్మకాలు, అక్రమ లావాదేవీలపై నిఘా ఉంచాలని, సోషల్ మీడియాలో వదంతులు వ్యాప్తి చేసే వారిపై పోలీసుల సాయంతో చర్యలు తీసుకోవాలని చెప్పారు. కొన్ని జిల్లాల్లో నాణ్యత లేని సరుకులు సరఫరా అవుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, వాటిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ ట్యాంక్ లో మరణాలకు కారణం ఎవరు

## మున్సిపల్ అధికారుల నిర్లక్ష్మ..? లేక గస్తీ నిర్వహించాల్సిన కాంట్రాక్టర్ కార్మికుల నిర్లక్ష్యమా

## ఈ నీటిని త్రాగడం వల్ల ప్రజల అనారోగ్య పాలైతే బాధ్యులు ఎవరని

**మున్సిపల్ అధికారులను ప్రశ్నిస్తున్న పట్టణ ప్రజలుఅ** తకల్లు మే 13 (ప్రజా జ్యోతి): గుంతకల్లు మున్సిపాలిటీ వారు పట్టణ ప్రజలకు సమ్మర్ స్టోరేజ్ (ఎస్ఎస్) ట్యాంక్ ద్వారా త్రాగడానికి నీళ్లు సరఫరా చేస్తున్నారు. ఇప్పటికీ నీరు ఎర్రని రంగు మరియు దుర్వాసనతో సరఫరా చేస్తున్న, మున్సిపల్ అధికారులు పరీక్షించి ఈ నీరు సురక్షితమేనని పట్టణ ప్రజలు త్రాగడానికి వాడుకోవచ్చని తెలిపారు. పట్టణ ప్రజలు గత్యంతరం లేక ఈ నీటిని త్రాగుతూ మరియు వాడుకుంటున్నారు. రంగు మారిన, దుర్వాసన వస్తున్న నీరు ఎలాగోలాగ వాడుకుం దాంమానుకుంటే మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంతో లేక అక్కడ కాంట్రాక్టర్ లోపంతో గస్తీ నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల నిర్లక్ష్యంతో ఎస్ఎస్ ట్యాంక్ నందు గత నెల రోజుల క్రితం ఒక విద్యార్థి పడిపోవడం చాలా బాధాకరం. ఆ ఘటన మరువకముందే మంగళవారం రోజున ఎస్ఎస్ ట్యాంక్ నందు ఒక వ్యక్తి పడి మృతి చెందడం బాధాకరం. ఈ సందర్భంగా బుధవారం స్థానిక మున్సిపల్ కమిషనర్ ను గుంతకల్ పట్టణ సిపిఐ బృందం ఈ విషయంపై మాట్లాడడం అనంతరం ఏఐటియుసి జిల్లా మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ మాట్లాడుతూ సమ్మర్ స్టోరీ ట్యాంకులు వాచ్మెన్ లు గస్తీ లేకపోవడం వలన కాంట్రాక్టర్ పర్యవేక్షణ లేకపోవడం వలన సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లో ఒక వ్యక్తి మరణించాడని అన్నారు. రోజుకి మూడు షిఫ్ట్ లో డ్యూటీ లో ఉంటారని షిఫ్ట్ కు ముగ్గురు చొప్పున మూడు సీట్లు ఉంటాయని అన్నారు. వీరు నిర్లక్ష్యం కాంటాక్ట్ నిర్లక్ష్యం వల్ల సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో ఒక వ్యక్తి పడి మృతి చెందాడని అన్నారు. అక్కడ ముళ్ళ చెట్లు ఏపుగా ఉండడం వల్ల అక్కడికి మందుబాబులు వస్తుంటారని అన్నారు. ఈ ముళ్ళకంపలను తొలగించడంలో మున్సిపల్ అధికారులు విఫలం చెందారని మండిపడ్డారు. వాటిని తొలగించి సమ్మర్ స్టోరేజ్ చుట్టుప్రక్కల సీసీ కెమెరాలు,లైట్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. డ్యూటీలో ఉన్న వారిని తొలగించి మరింత సిబ్బందిని పెంచాలని అలాగే కాంట్రాక్టర్ను రద్దు పరచాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర ఏఐటియుసి మండల కార్యదర్శి ఈశ్వరయ్య మండల సహాయ కార్యదర్శి మల్లయ్య భాష పాల్గొన్నారు.



# "మహా పాదయాత్ర" కు సమగ్ర శిక్షా ఉద్యోగుల సమరశంఖం

**న్యాయమైన డిమాండ్ల సాధనకై మే 15 న పాదయాత్ర**

**హోళగుంద మండల అధికారులకు ముందస్తు నోటీసు అందించిన సమగ్ర శిక్షా ఉద్యోగులు**

**హోళగుంద, మే 13, ప్రజా జ్యోతి న్యూస్ –** తమ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ ఎ.పి. సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కీలక నిర్ణయం తీసుకుందనీ మే 15వ తేదీన నిర్వహించనున్న భారీ పాదయాత్రకు సంబంధించి హోళగుంద మండల విద్యాశాఖ అధికారులకు బుధవారం ముందస్తు నోటీసు అందజేసినట్లు సమగ్ర శిక్ష ఉద్యగులు తెలిపారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరకపోవడంతో, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఉద్యోగులు తమ నిరసనను వ్యక్తం చేసేందుకు మే 15న విజయవాడ ప్రకాశం బ్యారేజ్ నుండి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నివాసం వరకు మహా పాదయాత్రకు సిద్ధమైనట్లు వారు పేర్కొన్నారు. ఈ యాత్రలో ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొననున్నట్లూ వారు తెలిపారు.సమగ్ర శిక్షా,కేజీబీవీ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలి.'సమాన పనికి సమాన వేతనం' సూత్రాన్ని అమలు చేస్తూ.. మినిమం టైమ్ స్కేల్, డి ఏ, హెచ్ ఆర్ ఏ కల్పించాలి.ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను కాంట్రాక్ట్ విధానంలోకి మార్చాలి. హెల్త్ పాలసీ, గ్రాట్యుటీ, ఈ పి ఎఫ్ మరియు ఈ ఎస్ ఐ సౌకర్యాలు కల్పించాలి.పదవీ విరమణ వయస్సును 62 ఏళ్లకు పెంచాలి. ఎక్స్‌గ్రేషియాను రూ. 20 లక్షలకు పెంచి, కారుణ్య నియామకాలు చేపట్టాలి. మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవులు మంజూరు చేయాలి అనే ప్రధాన డిమాండ్లకై పాదయాత్ర చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఎన్నో ఏళ్లుగా విద్యా వ్యవస్థ కోసం శ్రమిస్తున్న తమకు కనీస గుర్తింపు, ఆర్థిక భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన,తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు ఈ పోరాటం ఆగదనీ సమగ్ర శిక్షా ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రతినిధులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు సాయిబేష్, పంపాపత, తుకారాం,మల్లయ్య పాల్గొన్నారు.



# సీహెచ్‌సీలలో ఖాళీ పోస్టులు త్వరలో భర్తీ



**కోతులగుట్ట సీహెచ్‌సీని సందర్శించిన డీసీహెచ్ఎస్ డా. సాంబశివరావు**





**కూనవరం, మే 13 (ప్రజాజ్యోతి):** సీహెచ్‌సీలలో ఖాళీగా ఉన్న వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పోస్టులను త్వరలో భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పోలవరం జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి (డీసీహెచ్ఎస్) డా. సాంబశివరావు తెలిపారు. బుధవారం కూనవరం మండలం కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆయన సందర్శించి ఆసుపత్రి సేవలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. అలాగే ప్రసవాల సంఖ్య పెరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. అన్ని సీహెచ్‌సీలలో స్పెషలిస్ట్ వైద్యులను నియమించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఆసుపత్రుల్లో మందుల కొరత లేకుండా చూడాలని ఆదేశించారు.వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పనితీరుపై ప్రతిరోజూ ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా ఫీడ్‌బ్యాక్ తీసుకుంటున్నట్లు తెలిపారు. అందరూ బాధ్యతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. సీహెచ్‌సీలలో దంత వైద్యుల పోస్టులు కూడా త్వరలో భర్తీ చేస్తామని వెల్లడించారు. అనంతరం ఆసుపత్రిలోని ఫార్మసీ, ల్యాబ్, ఎక్స్‌రే విభాగం, ప్రసూతి వార్డును పరిశీలించి రోగుల వార్డును సందర్శించి పలువురు రోగులతో మాట్లాడారు. అనంతరం డీసీహెచ్ఎస్‌ను కూనవరం వైద్యాధికారులు, వైద్య సిబ్బంది శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చింతూరు సూపరింటెండెంట్ డా. ఎం.వి. కోటి రెడ్డి, డా. సి. తేజ, డా. ప్రజ్వల, హెడ్ నర్స్ బి. బుజ్జి, ఎం. దుర్గమ్మ, అనసూర్య, నరసమ్మ, ఫార్మసీ ఆఫీసర్ తుష్టి జోగారావు, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, దేవి ప్రసన్న, నగేష్, సుబ్బారావు, ఎన్ఆర్‌సీ కౌన్సిలర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఆర్జేసీ ఫలితాలలో ఎంజిఐటి ప్రభంజనం









కడప

**ప్రజాజ్యోతి మే 13** కడప జిలలోని ఏపీఆర్జేసీ కోచింగ్ సెంటర్ ఫలితాలలో కడప నగరంలోని ఎంజిఐటి కోచింగ్ సెంటర్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించారాని సంస్థ చైర్మన్ ముడమాల గురుప్రసాద్ గారు తెలియజేసారు. రాష్ట్ర స్థాయిలో లలిత 60వ ర్యాంక్, నయోమి 73వ ర్యాంక్, జయ శ్రీ 74వ ర్యాంక్, పల్లవి 181వ ర్యాంక్, వెంకట నవీన్ 591వ ర్యాంక్, దివ్య 593వ ర్యాంక్, భాను ప్రకాష్ 630వ ర్యాంక్, యువరాజ్ 845వ ర్యాంక్, పౌర్ణమి రాధికా 850వ ర్యాంక్, కేతన్ 1010వ ర్యాంక్, చంద్రిక 1990వ ర్యాంక్, గౌతమ్ 2240వ ర్యాంకులు సాధించారాని వైస్ చైర్మన్ సుస్మిత గారు తెలియజేసారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి విద్యార్థులకు చైర్మన్ గురుప్రసాద్ గారు అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ చరణ్, చైతన్య, శ్రీ దేవి, శ్రీ లక్ష్మి తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేసారు.

# ఆదివాసీ ఆత్మ గర్జనకు సిద్ధం... రంపచోడవరం రేలా ఉత్సవాలకు పిలుపు!

**ఆదివాసీ గిరిజన సంఘం**

**జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్**




**ఎటపాక, మే 13 (ప్రజాజ్యోతి):** రంపచోడవరం వేదికగా మే 24, 25, 26 తేదీలలో అత్యంత వైభవంగా నిర్వహించనున్న ఆదివాసీ రేలా ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం పోలవరం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని గుండాల కాలనీలో పూనెం వెంకట్రావు అధ్యక్షతన ఆదివాసీ గిరిజన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సంతోష్ కుమార్ మాట్లాడుతూ, ప్రకృతిని తల్లిగా భావించే ఆదివాసీలే ఈ దేశానికి మూలస్తంభాలని కొనియాడారు. వందల ఏళ్లుగా తమ భాష, నృత్యం, ఆచారాలను కాపాడుకుంటూ వస్తున్న ఆదివాసీ సమాజం నేడు తన అస్తిత్వాన్ని నిలుపుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రేలా పాట -- ఆదివాసీ ఆత్మ "ఆదివాసీ రేలా అనేది కేవలం ఒక పాట కాదు.. అది మన ఆత్మ యొక్క వ్యక్తీకరణ. పూర్వీకుల జ్ఞానాన్ని, వేదనను భావి తరాలకు అందించే వారధి ఈ రేలా. ఈ సంస్కృతిని పరిరక్షించుకోవడం మన పవిత్ర కర్తవ్యం" అని ఆయన పేర్కొన్నారు. రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో జరిగే ఈ మూడు రోజుల ఉత్సవాలకు ప్రతి గిరిజన కుటుంబం తరలివచ్చి మన సంస్కృతిని చాటిచెప్పాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కాక అర్జున్ దొర, ఇరప అజయ్, సొందె రామారావు, ఇరప సత్యం, బుద్దుల భద్రయ్య, సవలం రాము, సోయం లక్ష్మణ్, సీసం అర్జున్, పెనుబల్లి భీష్మ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ ట్యాంక్ రిజర్వాయర్ కలుషిత నీరు తాగి ప్రజలు అనారోగ్య పాలు

**కలుషిత నీరును అందిస్తున్న మున్సిపల్**

**అధికారుల మీద చర్యలు తీసుకోవాలి: బి.సురేష్**



**గుంతకల్లు మే 13 (ప్రజా జ్యోతి):** ఎస్ ఎస్ ట్యాంక్ రిజర్వాయర్ కలుషిత నీరు తాగి ప్రజలు అనారోగ్య పాలు,కలుషిత నీరును అందిస్తున్న మున్సిపల్ అధికారుల మీద చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి.సురేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంత కల్లు మున్సిపాలిటీకి చెందిన ఎస్ ఎస్ ట్యాంక్ రిజర్వాయర్ లో మోదీనాబా ద్ చెందిన రవి కుమార్ అనే వ్యక్తి నాలుగు రోజుల క్రితం మరణించి రిజర్వాయర్ లో శివమై తేలడం , నెలరోజుల క్రితం పోటర్ లైన్ చెందిన ముగ్గురు పిల్లలు ఈత కొట్టడానికి వచ్చి 14 సంవత్సరాల ఒక పిల్లవా డు నీటిలో మునిగిపోయి మరణించడం జరిగినది. ఇంకా పశువులు గుర్రాలు రిజర్వాయర్లోనికి దిగి నీటిని కలుషితం చేయడం జరుగుతున్నది. ఈ నీటిని పట్టణ ప్రజలు సేవించి అనారోగ్య పాలు కావడం జరుగుతున్నది. దీనికంతటికి మునిసిపల్ కమిషనర్, ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ వైపల్యం కారణం గానే పై సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. వీరి నిర్లక్ష్యం బాధ్యత రాహిత్యాన్ని మేము తీవ్రంగా ఖండిస్తూ వ్యతిరేకిస్తున్నాము.ఎస్ ఎస్ ట్యాంక్ రిజర్వాయర్ నుండి వస్తున్న నీరు గత నెల రోజు లుగా కలుషితమైన నీరు దుర్వాసన పాచితో కూడిన మట్టి కుళాయిలకు రావడం జరుగుతున్నది. ఈ విషయా న్ని ప్రజలు పత్రికలు పెద్ద ఎత్తున అధికారులకు తెలిపిన నిర్లక్ష్యంగా సమాధానాలు చెప్పడం కొళాయిలకు వస్తున్న మున్సిపల్ వాటర్ ఎటువంటి కలుషితం కాలేదని బుకాయించడం జరిగినది. పంపింగ్ జరుగుతున్న దగ్గర మూడు షిఫ్ట్ లకు 12 మంది కార్మికులు ఉండవలసిన దగ్గర 6 మంది ఉండడంతో సరిగా నీటిని శుద్ధి చేయకుండా వదలడం జరుగుతున్నది. ఈ విషయాలన్నీ మున్సిపల్ అధికారులకు తెలిసిన ఏమీ తెలియనట్టు వ్యవహరిస్తుం డడం దుర్మార్గము మున్సిపల్ కమిషనర్ ప్రజల నుండి పన్నులు వసూలు చేయడం లో చూపుతున్న శ్రద్ధ మౌలిక సదుపాయాలు మంచినీటిని ప్రజలకు అందించడంలో చూపడం లేదు ఇప్పటికైనా మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ ఆర్డిఓ శ్రీనివాస్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎస్ ఎస్ ట్యాంక్ రిజర్వాయర్ లో కలుషిత మైన నీరును ప్రజలకు అందించకుండా చర్యలు తీసుకుంటూ కలుషితమైన నీరు కు కారణమైన మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారుల మీద చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచు న్నాము లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# మహిళా భద్రతపై అవగాహన కల్పించిన పోలీసులు



**మే 13 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం గ్రామంలో మహిళల భద్రత, మహిళలపై జరిగే నేరాల నివారణపై వెలుగు కార్యక్రమ సిబ్బందికి ఎస్ ఐ శ్యామ్ సుందర్ రెడ్డి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర సమయంలో పోలీసులను సంప్రదించాలని సూచించారు. అలాగే కొత్త క్రిమినల్ చట్టాలు, సైబర్ నేరాలు, మహిళల రక్షణకు ప్రభుత్వం అందిస్తున్న సేవల గురించి వివరించారు. మహిళలపై వేధింపులు, అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, వెలుగు కార్యక్రమ ప్రతినిధులు మరియు గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జిల్లా సమన్వయ అధికారి





డాక్టర్ సాంబశివరావు

**చింతూరు,మే 13 ప్రజాజ్యోతి** చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిని నూతన పోలవరం జిల్లా సమన్వయ అధికారి డా. సాంబశివరావు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని వార్డులను పరిశీలించి, రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రత్యేకంగా ఎస్ యన్ సి యు విభాగాన్ని సందర్శించి అక్కడ చికిత్స పొందుతున్న గుర్తుతెలియని శిశువుకు అందిస్తున్న వైద్య సేవల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. శిశువు ఆరోగ్య పరిస్థితి, అందిస్తున్న సంరక్షణపై సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే డయాలసిస్ విభాగాన్ని పరిశీలించి, రోగులతో నేరుగా మాట్లాడి అందుతున్న సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన సేవలు అందిస్తున్న వైద్యులు, సిబ్బందిని అభినందించారు. చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీలు అధిక సంఖ్యలో నిర్వహిస్తున్నందుకు వైద్యులు, సిబ్బందిని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కోటిరెడ్డి ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, సదుపాయాల గురించి జిల్లా సమన్వయ అధికారికి వివరించారు.

# చాగలమర్రి లో ఐఐఎఫ్ఎల్ గోల్డ్ లోన్స్ సంస్థ నూతనంగా ప్రారంభోత్సవం







పాల్గొన్న చాగలమర్రి బ్రాంచ్ మేనేజర్ వంశీకృష్ణ ......

ఏరియా మేనేజర్ భూపాల్.....

**చాగలమర్రి , మే 13( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమర్రి గ్రామంలో శెట్టివీడు బస్టాండ్ నందు ఇరాని కేఫ్ కు ఎదురుగా ఐఐఎఫ్ఎల్ గోల్డ్ లోన్స్ ఫైనాన్స్ కంపెనీ బుధవారం ప్రారంభోత్సవం జరిగింది. నంద్యాల కర్నూలు జిల్లాల ఏరియా మేనేజర్ భూపాల్ మాట్లాడుతూ ఐ ఐ ఎఫ్ ఎల్ గోల్డ్ లోన్స్ సంస్థ చాలా పెద్ద సంస్థ అని తెలిపారు. చాగలమర్రి మండల ప్రజలకు చేరువగా అందుబాటులోకి ఈ సంస్థను ప్రారంభించామని తెలిపారు. చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు, మండల ప్రజలు మీ యొక్క బంగారాన్ని తాకట్టు పెట్టీ ఫైనాన్స్ రూపంలో అతి తక్కువ వడ్డీతో మా సంస్థ నందు మేము ఇచ్చేదానికి రెడీగా ఉన్నాము అని తెలియజేశారు.అదే విధంగా ఐ ఐ ఎఫ్ ఎల్ ఫైనాన్స్ సంస్థ నందు బిజినెస్ లోన్, హౌస్ లోన్స్ , ఇలాంటి ఇతరత్ర లోన్స్ కూడా అందు బాటులో ఉంటాయి అని తెలిపారు. చాగలమర్రి బ్రాంచ్ మేనేజర్ వంశీ కృష్ణ మాట్లాడుతూ ఇతర ఫైనాన్స్ కంపెనీలలో మనం సపోజ్ మూడు బంగారు వస్తువులు తాకట్టు పెడితే ఒక్కక్కోటి విడిపించుకోవడానికి వీలు ఉండదని అదే ఐఐఎఫ్ఎల్ గోల్డ్ లోన్స్ సంస్థ లో మీరు పెట్టిన బంగారాన్ని ఒక్కొక్కటి వస్తులువైన విడిపించుకోవచ్చు అని తెలియజేశారు.చాగలమర్రి మండల ప్రజలకు వడ్డీ తక్కువగానే మా సంస్థ నందు ఇప్పిస్తాము అని తెలియజేశారు.గ్రామ ప్రజలు , మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు

# "మన బడి – మన భవిష్యత్

**నంద్యాల:మే=13 ప్రజాజ్యోతి** మన బడి – మన భవిష్యత్" అనేది పాఠశాల విద్యను బలోపేతం చేయడానికి మరియు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయడానికి ప్రభుత్వం చేపట్టిన ఒక అద్భుతమైన కార్యక్రమం. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశాలు మరియు ముఖ్యాంశాలు :






**1. మౌలిక సదుపాయాల కల్పన**

ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చడం ఈ పథకం యొక్క ప్రాథమిక లక్ష్యం. ఇందులో భాగంగా: పాఠశాలల్లో పెయింటింగ్, ప్రహరీ గోడలు, అదనపు తరగతి గదుల నిర్మాణం. మరుగుదొడ్లు తాగునీరు:విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు మరియు ఆధునిక మరుగుదొడ్ల సౌకర్యం కల్పించడం. విద్యుదీకరణ:ప్రతి తరగతి గదిలో ఫ్యాన్లు మరియు లైట్ల ఏర్పాటు

**2. విద్యా ప్రమాణాల మెరుగుదల**

కేవలం భవనాలు మాత్రమే కాకుండా, బోధనా పద్ధతుల్లో కూడా మార్పులు తీసుకురావడం: ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టడం ద్వారా పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందించడం. డిజిటల్ లెర్నింగ్ స్మార్ట్ టీవీలు మరియు ఐఎఫ్పీ ప్యానెల్స్ ద్వారా దృశ్య-శ్రవణ బోధన సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్:లిలి విద్యార్థులకు కావాల్సిన కిట్లు (పుస్తకాలు, యూనిఫాం, షూస్, బ్యాగ్) సకాలంలో అందించడం.

**3. పౌష్టికాహారం**

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం:లిలి విద్యార్థుల ఆరోగ్యమే మహాభాగ్యం అనే ఉద్దేశంతో, పాఠశాలల్లో నాణ్యమైన మరియు రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని అందించడం. మెనూలో భాగంగా. సోమవారం: కూరగాయల పలావ్, కోడిగుడ్డు కూర, వేరుశనగ బెల్లం చిక్కి మంగళవారం: పులిహోర, దొండకాయ పచ్చడి, ఉడికించిన కోడిగుడ్డు, రాగిజావ బుధవారం: కూరగాయల అన్నం, ఆలూ కుర్మా, ఉడికించిన కోడిగుడ్డు, వేరుశనగ బెల్లం చిక్కీ గురువారం: సాంబార్ బాత్/లెమన్ రైస్, టమోట పచ్చడి, ఉడికించిన కోడిగుడ్డు శుక్రవారం: అన్నం, ఆకుకూర పప్పు, ఉడికించిన కోడిగుడ్డు, వేరుశనగ బెల్లం చిక్కీ శనివారం: ఆకుకూర అన్న, పప్పుచారు, రాగిజావ, స్వీట్ పొంగల్

**4. సామాజిక బాధ్యత**

ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు నాణ్యమైన చదువు అందుబాటులోకి వస్తుంది. ఇది డ్రపౌట్స్ (బడి మానేసే పిల్లల సంఖ్య) తగ్గించడానికి ఎంతో తోడ్పడుతుంది. ముఖ్య గమనిక మన బడి మన భవిష్యత్ అనేది కేవలం ఒక నినాదం మాత్రమే కాదు, అది మన పిల్లల బంగారు భవిష్యత్తుకు వేసే ఒక బలమైన పునాది. పాఠశాలలను సంరక్షించుకోవడం మరియు మన పిల్లలను బడికి పంపడం మనందరి బాధ్యత మీ ఉపాధ్యాయుడు.తంబల్ల మహేశ్వరయ్య కంపమల్ల

## మంచినీటి బోరు వేసిన ప్రయోజనం సున్నా. అనంతగిరి మండలం.

**మే 13. జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. మంతగిరి మండలం. అనంతగిరి పంచాయతీ. అనంతగిరి పెద్దూరు గ్రామంలో 2023. సంవత్సరంలో స్థానిక ప్రజల మంచి నీటి అవసరం నిమిత్తం సుమారు లక్షల రూపాయల ప్రభుత్వము నిధులతో మంచి నీటి బోరు తవ్వించి ఏర్పాటు చేశారు. కానీ నేటికీ తగినన్ని ఏర్పాట్లు చేయకపోవడంతో మూడు సంవత్సరాలుగా బోరు మూలన పడింది బోరు వేసిన ప్రయోజనం మాత్రం సున్నా గా ఉందని గ్రామస్తులు చెప్తున్నారు. ఎన్ని మార్లు సంబంధిత మంచినీటి విభాగం అధికారులకు సమస్య తెలియపరిచిన నేటికీ తగిన చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంచినీటి సమస్య తీర్చాలని భావనతో ప్రభుత్వం ఉంటే స్థానిక అధికారులు నిధులు దుర్వినియోగం చేస్తూ ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని ప్రజలు చెప్తున్నారు.



ఈ విషయమై స్థానిక పంచాయతీ కార్యదర్శి దేవను ప్రజా జ్యోతి దిన పత్రిక వివరణకోరగా ఆర్డబ్ల్యూఎస్ శాఖ.విద్యుత్ శాఖకు విద్యుత్ మీటర్ ఏర్పాటుకు తగిన డబ్బులు చెల్లించవలసి ఉందని నేటికీ చెల్లించకపోవడం వలన సమస్య పరిష్కారం కాలేదని కార్యదర్శి స్పష్టం చేశారు

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు

ఎస్ ఐ శ్యామ్ సుందర్ రెడ్డి



**మే 13 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం కాలువ రోడ్డులో ఎస్ ఐ శ్యామ్ సుందర్ రెడ్డి ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులపై చర్యలు తీసుకుని జరిమానాలు విధించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, వాహన పత్రాలు లేకపోవడం, ట్రిపుల్ రైడింగ్ వంటి ఉల్లంఘనలను గుర్తించి కేసులు నమోదు చేసినట్లు ఎస్ ఐ శ్యామ్ సుందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలు తమ భద్రత కోసం తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని, వాహన పత్రాలు ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు.

## మా గ్రామానికి రహదారి ఉంచండి::-

రైల్వే గేటు మూయొద్దని

వెంకటాపురంగ్రామస్తులు.



**ప్రజా జ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్.** శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండలం వెంకటాపురం గ్రామంలో ఉన్న రైల్వే గేటును మూసివేయుద్దని బుధవారం ఉదయం వెంకటాపురం గ్రామ మహిళలు యువకులు ప్రజలు కలిసి ధర్నా నిర్వహించారు. మా గ్రామానికి ఈ ఈ రైల్వే గేట్ మూసివేస్తే అత్యవసర సమయాలలో అంబులెన్సు, ఆటోలు, రావడానికి ఇబ్బంది అవుతుందని గ్రామ ప్రజల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా సంబంధిత రైల్వే అధికారులు గమనించి మా గ్రామానికి ముందు ఉన్న ఈ రైల్వే గేట్ ను ఇంతకుముందు లాగానే వినియోగించాలని గ్రామ ప్రజలు మహిళలు యువకులు కోరారు.

## 14-05-2026 న మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి గారి పర్యటన వివరాలు..




నంద్యాల:మే=13 ప్రజాజ్యోతి ఉదయం 8 గంటలకు కోయిలకుంట్ల మండలం, లింగాల గ్రామంలో శ్రీ సోమేశ్వర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం లో పాల్గొంటారు 10:00 గంటలకు కోయిలకుంట్ల పట్టణంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ నందు కోయిలకుంట్ల మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కలవనున్నారు. కావున, ఈ కార్యక్రమానికి తెలుగుదేశం, జనసేన మరియు బీజేపీ పార్టీలకు చెందిన కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మనవి చేస్తున్నాము

**ఇట్లు,**

మంత్రి గారి క్యాంప్ కార్యాలయం,బనగానపల్లె

## జిల్లాలో అనధికారికంగా ఇసుక తవ్వకాలు జరగడం లేదు

**అధిక ధరలకు ఇసుక విక్రయిస్తే కఠిన చర్యలు**

**మైన్స్ ఏడి ఫణి భూషణ్ రెడ్డి వెల్లడి**



**తాళ్లపూడి, మే 13 , ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం లో బుధవారం పలు ఇసుక రీచ్ లను తనిఖీ చేసినజిల్లా గనులు మరియు భూగర్భ శాఖ అధికారి ఫణి భూషణ్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లాలో అనధికారికంగా ఎటువంటి అక్రమ ఇసుక తవ్వకాలు జరగడం లేదని స్పష్టంచేశారు. జిల్లాలో పర్యావరణ అనుమతులు పొందిన ఓపెన్ సాండ్ రీచ్ లు, డీ-సిల్టేషన్ రీచ్ లు మరియు పట్టా భూములలో మాత్రమే ఇసుక తవ్వకాల కార్యకలాపాలు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. అనుమతులు పొందిన ఇసుక రీచ్ ల యొక్క జాబితాను వెల్లడించారు. ఈ తనిఖీలలోఏడి వెంట మైన్స్ ఏజీ విగ్నేష్, టాస్క్ ఫోర్స్ ఎస్సైసత్యనారాయణ మరియు మైన్స్ సర్వేయర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

# ప్రజా సమస్యలపై నంద్యాల ఎం పి గారిని కలిసిన కోవెలకుంట్ల ప్రజా సంఘ ఐక్యవేదిక నాయకులు



**నంద్యాల:మే=13 ప్రజాజ్యోతి** నిన్నటి దినమున కోవెలకుంట్ల పట్టణంలోని రైల్వే సమస్యలు మరియు ఇతర మౌలిక సదుపాయాల విషయమై గౌరవనీయులు శ్రీమతి డాక్టర్ బైరెడ్డి శబరి గారిని నంద్యాల రైల్వే స్టేషన్ నందు గుంతకల్లు మార్కాపురం నూతన రైలు సర్వీసు ప్రారంభోత్సవం సందర్భంగా వారి యొక్క ఆహ్వానం మేరకు కలిసి కోవెలకుంట్ల పట్టణ రైల్వే స్టేషన్ నందు తాత్కాలిక నిలుపుదల ప్రతిపాదనతో నడుస్తున్నటువంటి గుంటూరు తిరుపతి గుంటూరు 17261/62 రైలుకు శాశ్వతమైనటువంటి నిలుపుదలను పొందాలని అలానే ఇప్పటివరకు నడపబడుతున్నటువంటి ధర్మవరం మచిలీపట్నం ధర్మవరం రైలును బెంగళూరు వరకు పొడిగించేల చర్యలు తీసుకోవాలని వీటితోపాటుగా క కోవెలకుంట్ల రైల్వే స్టేషన్ లో ఉన్నటువంటి ప్రధాన సమస్యలు అయినటువంటి మరుగుదొడ్లు,రక్షిత తాగునీరు,వీధి దీపాలు,ప్రధాన రహదారి వెడల్పు తో పాటుగా ప్రస్తుతం వాడబడుతున్నటువంటి ప్లాట్ఫారం లను రైలు పొడవుకు అనుగుణంగా విస్తరించవలసిన ఆవశ్యకతను వివరించడం జరిగింది అలానే గతంలో కడప వరకు నడపబడు తున్నటువంటి తిరుమల ఎక్స్ప్రెస్ ను నంద్యాల వరకు పొడిగించవలసిందిగా రైల్వే ఉన్నతాధికారులను కోరగా కోవెలకుంట్ల ప్రజా సంఘ ఐక్యవేదిక యొక్క విన్నపాన్ని స్వీకరించి ఆ యొక్క రైలును నంద్యాల గుండా విశాఖపట్నం నడిపేందుకు సిద్ధపడిన రైల్వే అధికారులు తదుపరి జరిగిన పరిణామాల ద్వారా విశాఖపట్నం కొత్త రైల్వే జోన్ గా ప్రకటించడం మరియు ఆంధ్ర రాష్ట్రంలోని చివరి ప్రాంతమైనటువంటి గుంతకల్లు రైల్వే డివిజన్లు కలుపుటకు అనువుగా ఉంటుందని ఆలోచించి ఈ రైలును కడప నుండి గుంటకల్ వరకు పొడిగించడం జరిగింది ఏది ఏమైనాప్పటికీ విశాఖపట్నం వెళ్ళటానికి రాయలసీమ ప్రాంత ప్రజలకు మరొక రైలును మనం సాధించుకోవడం జరిగిందని అనుకోవచ్చును అలానే పైన తెలిపినటువంటి సమస్యలను ఎంపీ గారికి వివరించగా ఉన్నతాధికారులకు లేఖ రాసి ఈ సమస్యలను అతి త్వరలో పరిష్కరిస్తామని ఆమె ఇచ్చారు అలానే ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి గుంటూరు రైల్వే డివిజనల్ మేనేజర్ గారికి సమస్యలను మరియు డిమాండ్ల వినతి పత్రాన్ని అందించగా కీలక అధికారి అయినటువంటి చీఫ్ ఆపరేషన్ మేనేజర్ శ్రీనాథ్ గారు మా వద్దకు వచ్చి ఇచ్చినటువంటి పత్రంలోని అన్ని సమస్యలు మరియు డిమాండ్లను స్పష్టంగా వివరించాలని త్వరగా గుంటూరు తిరుపతి గుంటూరు రైలు కోవెలకుంట్ల రైల్వే స్టేషన్ నందు శాశ్వత ప్రతిపాదికన ఆపవలసిందిగా డి.షమీన్ భాష మరియు గడ్డం రామకృష్ణారెడ్డి(టిడిపి రాష్ట్ర కార్యదర్శి) వివరించారు అలానే కోవెలకుంట్ల రైల్వే స్టేషన్ ప్రధాన రహదారి మరియు వీధి దీపాల గురించి బందెల ఓబులేసు ఆర్ యస్ ఎ రైల్వే స్టేషన్ క్రింది నుండి మూడవ అంతస్తు అయినా ప్లాట్ఫారం చేరుటకులిఫ్ట్ సిస్టం ఏర్పాటు చేయవలసిందిగా కరీం భాష (రాష్ట్ర పౌర హక్కుల సంఘం) కోరగా ప్రస్తుతం నడపబడుతున్నటువంటి నంద్యాల రేణిగుంట్ల నంద్యాల డెమో రైలు అరకోణం లేదా చెన్నై వరకు పొడిగిస్తూ ఆ యొక్క రైలు సర్వీస్ నందు ప్రయాణికుల సౌకర్యార్థం మరుగుదొడ్లను ఏర్పాటు చేయవలసిందిగా.ఎం వి గుర్రప్ప (బెస్త సంఘం) మరియు సుబ్బారెడ్డి (కోవెలకుంట్ల యువ సమాఖ్య)విన్నవించుకున్నారు, రైల్వే స్టేషన్లో ఉన్నటువంటి ప్రస్తుత ప్లాట్ఫారం లా పొడవు విస్తరణ మరియు రెండవ ప్లాట్ఫారం పునరుద్ధరణ ఆవశ్యకతను సుధాకర్ సిపిఎం అధికారులకు వివరించారు తదుపరి వి.సుబ్బరాయుడు బిసి - ఐక్యవేదిక)వి.సుబ్బయ్య రాయలసీమ కళావేదిక వెంకటేశం కాసిం ఉదయ్ కోవెలకుంట్ల పట్టణం తోపాటు చుట్టు ఉన్న ఐదు మండల జనాభాను గురించి వివరించి కోవెలకుంట్ల రైల్వే స్టేషన్ నందు రిజర్వేషన్ సౌకర్యం ను ఏర్పాటు చేయవలసిందిగా విన్నవించారు ఈ సందర్భంగా ధికారులు సానుకూలంగా స్పందించి మేము తెలిపినటువంటి సమస్యలను వీలైనంత త్వరగా చర్చించి తగు పరిష్కారాన్ని అందిస్తామని తెలియపరిచారు. ఈ ప్రయత్నం వ్యర్థం అవ్వకుండా భవిష్యత్తులో సరైన ఫలాలను అందించాలని ఆకాంక్షిస్తూ మీ కోవెలకుంట్ల ప్రజాసంఘ ఐక్యవేదిక

# అభివృద్ధి లక్ష్యాల సాధనకు అధికారులు సమష్టిగా పనిచేయాలి

**పనుల పురోగతిపై కలెక్టర్ వినోద్ కుమార్ సమీక్ష**





**బాపట్ల మే 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ అధికారులకు సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వివిధ శాఖల పనులపై సమగ్రంగా చర్చించి, పెండింగ్ పనులను నిర్లక్ష్యం చేయకుండా గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.సామాజిక సంక్షేమ శాఖ పరిధిలో హాస్టళ్ల నిర్మాణాలు, మరుగుదొడ్ల పనులు త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు. రేపల్లె, బాపట్ల, పర్చూరు, తురుమెళ్ల ప్రాంతాల్లో కొనసాగుతున్న పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు తెలిపారు. మత్స్యశాఖ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. గొంది సముద్రం, అడవిపల్లెపాలెం ప్రాంతాల్లో జరుగుతున్న పనులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. రోడ్డు భద్రత అంశంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రమాద ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. అలాగే రైల్వే సంబంధిత అభివృద్ధి పనులను సమన్వయంతో పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు తెలిపారు.ఈ సమావేశంలో ఫిషరీస్ శాఖ డీడీ గాలిదేవుడు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రంగారావు, సోషల్ వెల్ఫేర్ డీఈ రామ్మోహన్, కలెక్టర్ కార్యాలయం ఏవో మల్లికార్జున, ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీలక్ష్మి, ఆర్ అండ్ బి శాఖ అధికారులు పాల్గొన్నారు.

# గొల్లప్రోలు స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం





**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డులలో తడి, పొడి, హానికరం చెత్తను విభజన చేసి ఇంటింటా సేకరించిన జరుగుతున్న తీరును మరియు మరుగుదొడ్ల నిర్వహణ రోడ్ల డ్రైన్ల శుభ్రత కొరకు మరియు వ్యర్థ పదార్థాలు నిర్వహణను స్వచ్ఛ ఆంధ్ర టీం ద్వారా సర్వే జరుగుతుంది.పట్టణంలో 'స్వచ్ఛ ఆంధ్ర' టీం పర్యటన.. ముమ్మరంగా స్వచ్ఛ సర్వేక్షన్ పరిశీలన గొల్లప్రోలు మున్సిపాలిటీ పరిధి గొల్లప్రోలు ల పట్టణంలో స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా బుధవారం 'స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్' ప్రతినిధుల బృందం విస్తృతంగా పర్యటించింది. మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో పారిశుధ్య నిర్వహణను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

**(ఇంటింటా చెత్త సేకరణపై ఆరా:)**

పట్టణంలోని అన్ని వార్డులలో తడి, పొడి మరియు హానికరమైన (డొమెస్టిక్ హాజరస్) వ్యర్థాలను వేర్వేరుగా విభజించి సేకరిస్తున్న తీరును టీం సభ్యులు స్వయంగా పరిశీలించారు. సచివాలయాల పరిధిలో తడి, పొడి చెత్త విభజనపై ప్రజలకు అవగాహన ఉందా లేదా అనే విషయాన్ని నివాసితులను అడిగి తెలుసుకున్నారు. తడి చెత్తతో కంపోస్ట్ తయారు చేస్తున్న విధానాన్ని మరియు వ్యర్థ పదార్థాల (సాలిడ్ వేస్ట్) ల్యాండ్‌ఫిల్స్ నిర్వహణను తనిఖీ చేశారు.

**(రోడ్లు, డ్రైన్ల శుభ్రత పరిశీలన:)**

పట్టణ ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రోడ్ల శుభ్రతను, డ్రైనేజీల (కాలువల) నిర్వహణను బృందం సభ్యులు రేటింగ్ కొరకు నమోదు చేసుకున్నారు. కాలువల్లో సిల్ట్ (మట్టి) తీత, దోమల నివారణ చర్యలను అడిగి తెలుసుకున్నారు.

**మరుగుదొడ్ల నిర్వహణపై (ప్రత్యేక దృష్టి:)**

పట్టణంలోని పబ్లిక్ మరియు కమ్యూనిటీ మరుగుదొడ్ల (సామూహిక మరుగుదొడ్లు) నిర్వహణను, అక్కడ నీటి సదుపాయం, శుభ్రతను స్వచ్ఛ ఆంధ్ర టీం క్షుణ్ణంగా తనిఖీ చేసింది. బహిరంగ మలమూత్ర విసర్జన రహిత (రాణఖీ) నిబంధనల అమలును పరిశీలించి మార్కులు కేటాయించనున్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు మున్సిపల్ అధికారులు, సిబ్బంది నిరంతరం శ్రమించాలని బృందం సభ్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి శ్రీనివాసులు , అసిస్టెంట్ ఇంజనీర్ ఎండి.ఆలీషా , సానిటరీ ఇన్స్పెక్టర్ ఇ/ఏ కె రఘు ప్రసాద్, సానిటరీ ఎమినిటీస్, ప్లానింగ్ సెక్రటరీస్ స్వచ్ఛ ఆంధ్ర టీం సూపర్వైజర్ రాము మరియు వారి టీం సభ్యులు సమావేశము నందు పాల్గొనడం జరిగింది.

# మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏసీబీ దాడులు

**30 వేల లంచం**

**తీసుకుంటుండగా రెడ్ హండ్రెడ్ దొరికారు**



**ఎమ్మిగనూరు మే 13(ప్రజాజ్యోతి):** పట్టణం లోని అగ్రికల్చర్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఓ ఎరువుల షాపు యజమాని రంగన్న గౌడ్ నుండి 30 వేలు లంచం తీసుకుంటుండగా ఇద్దరిని ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు.కార్యాలయంలో ఏఈఓ గా విధులు నిర్వహిస్తున్న నరసింహులు, ప్రయివేటు ఉద్యోగి కంప్యూటర్ ఆపరేటర్ మోహన్ లను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. వీరి నుండి లంచం డబ్బులు 30 వేలుతో పాటు 72 వేలు అనధికార డబ్బులను సీజ్ చేశారు.పట్టణంలో ని మహాలక్ష్మి ట్రేడర్స్ యజమాని సీడ్స్ విక్రయం కొరకు లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. సీడ్స్ లైసెన్ ఇవ్వడానికి 35 వేలు లంచం డిమాండ్ చేయగా 30 వేలు ఇప్పుడు లైసెన్స్ మంజూరయ్యాక 5 వేలు ఇచ్చేలా షాపు యజమనితో అధికారులు బేరం కుదుర్చుకున్నారు.షాపు యజమని చేసిన ఫిర్యాదు తో కేసు నమోదు చేసిన అధికారులు పక్క ప్రణాళికతో దాడి చేశారు.ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు ఏసీబీ డిఎస్పీ సోమన్న తెలిపారు.ఈ కార్యక్రమం లో సిఐ లు కృష్ణయ్య, రాజు ప్రభాకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల - పొన్నూరు రహదారిపై స్వచ్ఛతకు శ్రీకారం

**14 కిలోమీటర్ల పరిధిలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం**



**బాపట్ల మే 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల మండల పరిధిలో స్వచ్ఛతకు పెద్దపీట వేస్తూ అధికారులు బుధవారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టారు. పంచాయతీ రాజ్ కమిషనరేట్ ఆదేశాలతో ప్రతి బుధవారం నిర్వహిస్తున్న "స్వచ్ఛ పదం" కార్యక్రమంలో భాగంగా బాపట్ల,పొన్నూరు ప్రధాన రహదారి ఇరువైపులా శుభ్రపరిచే పనులను ప్రారంభించారు.కొండభట్లవారిపాలెం నుంచి చుండూరుపల్లి వరకు సుమారు 14 కిలోమీటర్ల మేర సాగుతున్న ఈ కార్యక్రమంలో రహదారి పక్కన పేరుకుపోయిన చెత్త, మురుగు, అడవి మొక్కలను తొలగిస్తూ పారిశుధ్య సిబ్బంది పనులు చేపట్టారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా, గ్రామాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.ఈ కార్యక్రమం కోసం నాలుగు ట్రాక్టర్లు, పారిశుధ్య పరికరాలు ఏర్పాటు చేయడంతో పాటు 30 మంది పారిశుధ్య కార్మికులను రంగంలోకి దించారు. గ్రామ పంచాయతీల సమన్వయంతో కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ అధికారులు స్వయంగా పాల్గొన్నారు.స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత అని, గ్రామాలు,రహదారులు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యకర వాతావరణం ఏర్పడుతుందని అధికారులు పేర్కొన్నారు. ప్రజలు కూడా చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాబురావు, డిప్యూటీ ఎంపీడీవో రామకృష్ణ, అప్రికట్ల పంచాయతీ కార్యదర్శి శేషగిరి, కేవీపాలెం పంచాయతీ కార్యదర్శి ఝాన్సీ, తూర్పు బాపట్ల పంచాయతీ కార్యదర్శి సీనయ్య, గుడిపూడి పంచాయతీ కార్యదర్శి కరీంరెడ్డి, ఈతేరు పంచాయతీ కార్యదర్శి షణ్ముఖేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ కష్టాలు ఎదుర్కొంటున్న ప్రజలు.



**నంద్యాల:మే=13 ప్రజాజ్యోతి** బనగానపల్లె నియోజకవర్గంలో గ్యాస్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత కొద్ది రోజులుగా ఇక్కడ గ్యాస్ సిలిండర్ల సరఫరా పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. గ్యాస్ బుక్ చేసి నెల రోజులు గడుస్తున్నా, ఇప్పటికీ డెలివరీ కాకపోవడంతో సామాన్యులు విలవిలలాడుతున్నారు. సిలిండర్లు ఎప్పుడు వస్తాయో తెలియక, వంట గ్యాస్ కోసం వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీల ముందు గంటల తరబడి క్యూలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పనులన్నీ మానుకుని సిలిండర్ల కోసం ఎదురుచూస్తున్నామని, ఏజెన్సీ ప్రతినిధులను అడిగితే సరైన సమాధానం చెప్పడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపించడం వల్లే ఈ కృత్రిమ కొరత ఏర్పడిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, గ్యాస్ సరఫరాను పునరుద్ధరించి తమ కష్టాలను తీర్చాలని బనగానపల్లె ప్రజలు కోరుతున్నారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి: జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్ర

**కరీంనగర్ :** ప్రభుత్వాసుపత్రికి వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, వైద్య సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్ర పేర్కొన్నారు. జమ్మికుంట ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. హాజరు, ఒపీ, ఐపి తదితర రిజిస్టర్లను పరిశీలించారు. వైద్య సిబ్బంది వివరాలు, ఖాళీల సంఖ్య, చికిత్స పొందుతున్న రోగుల సంఖ్య రోజువారి ఐపి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# వైస్సార్సీపీ కర్నూలు సిటీ యూత్ ప్రెసిడెంట్ బాలు పైన పోలీసుల వేధింపులు ఆపాలి


## టీడీపీ నేతల ఒత్తిళ్లకు తలొగ్గి బాలు గారి పైన పోలీసులు పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి.

## బాలు పట్లా పోలీసు అధికారుల తీరును ఖండించిన వైస్సార్సీపీ యూత్ వింగ్ గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షుడు అబ్దుల్ బాసీత్.

**గుంతకల్లు మే 13 (ప్రజా జ్యోతి):** వైస్సార్సీపీ గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త,మాజీ శాసన సభ్యులు వై.వెంకటరామి రెడ్డి ఆదేశాలతో ఆయన క్యాంప్ కార్యాలయంలో వైస్సార్సీపీ యూత్ వింగ్ రాష్ట్ర అధ్యక్షు లు జక్కంపూడి రాజా పిలుపు మేరకు వైస్సార్సీపీ యూత్ వింగ్ సమావేశం నిర్వహించ డం జరిగింది. ఈ సందర్భంగా వైస్సార్సీపీ యూత్ వింగ్ గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షుడు అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ కర్నూల్ సిటీ వైస్సార్సీపీ యూత్ వింగ్ ప్రెసిడెంట్ బాలు లపై గత రెండు సంవత్సరాల నుండి కర్నూలు త్రిటౌన్ పోలీసులు వారు టీడీపీ నేతల మాటలు విని బాలు యాలాంటి తప్పు చేయకపోయినా ఉద్దేశా పూర్వకంగా కావాలనే బాలు పైన అక్రమంగా కేసులు పెట్టడన్ని వైస్సార్సీపీ యూత్ వింగ్ తరుపున మేము ఖండిస్తున్నాము. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పోలీస్ వ్యవస్థను పూర్తిగా వారి గుప్పటిలో పెట్టుకొని నిర్వీర్యం చేస్తుంది అన్నారు. కర్నూలు త్రిటౌన్ పోలీసులు వారు బాలు పైన అక్రమ కేసులు పెట్టి ఇబ్బందికి మరియు వేధింపులు గురి చేయటంతో మనస్థాపం చెందిన కర్నూలు సిటీ యూత్ వింగ్ అధ్యక్షుడు బాలు వారి ఇంటి వద్ద పోలీసుల సమక్షం లో చేయి కోసుకొని ఆత్మహ త్యకు పాల్పడ్డాడు. పోలీసు లు వారు ప్రశ్నించే వారి పైన అక్రమంగా కేసులు పట్టడం ఇబ్బంధులకు పెట్టి భయ బ్రాంతులకు గురి చేయటాన్ని వైస్సార్సీపీ యూత్ వింగ్ తరపున తీవ్రంగా ఖండ స్తూ ఎవరైతే బాలు పైన అక్రమ కేసులు పట్టి ఇబ్బం ధులుకు గురి చేసి బాలు ఆత్మహత్యకు పాల్పడే విధంగా చేసిన కర్నూలు త్రిటౌన్ పోలీసు అధికారులపైన వెంటనే ఉంతా అధికారులు చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో వైస్సార్సీపీ యూత్ వింగ్ గుంతకల్లు పట్టణ అధ్యక్షుడు బోయ మనోజ్ కుమార్,మండల అధ్యక్షుడు శాంత నాయుడు, పట్టణ,మండల ఉపాధ్యక్షులు ఫయాజ్,శీనా,కసాపురం గోవిదు, ప్రధాన కార్యదర్శులు మహాలింగ, ప్రశాంత్, కార్యదర్శులు అనిల్ కుమార్, జాఫర్, వెంకటేష్,మళ్ళీ,శీనా తదితరులు పాల్గొన్నారు.




# ఖాకీకి కళంకం



**నంద్యాల:మే=13 ప్రజాజ్యోతి** కర్నూలు ట్రాఫిక్ ఎస్సైపై వేటు. ఖాకీ ముసుగులో కీచకుడు సెల్ఫీ వీడియోతో బయటపడ్డ దౌర్జన్యం.. మహిళల ఫోటోలతో బెదిరింపులు చివరకు సర్వీసు నుంచి బహిష్కరణ. నంద్యాల, ప్రజాజ్యోతి : ప్రజలకు రక్షణగా నిలవాల్సిన పోలీసు... ఖాకీ వేషాన్ని అడ్డంగా పెట్టుకొని అకృత్యాలకు పాల్పడిన కర్నూలు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఎస్సై హరిప్రసాద్ పై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంది. మహిళల పట్ల అనుచిత ప్రవర్తన, వేధింపులు, అధికార దుర్వినియోగం, బెదిరింపులు వంటి తీవ్ర ఆరోపణలు రుజువు కావడంతో ఆయనను సర్వీసు నుంచి తొలగిస్తూ కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయి ప్రవీణ్ ఉత్తర్వులు జారీ చేశారు. వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన హరిప్రసాద్ 2012 బ్యాచ్‌కు చెందిన ఎస్సై. విధులు నిర్వహించిన ప్రతి చోటా వివాదాలతోనే గుర్తింపు పొందిన ఆయన పై గతంలోనూ అనేక ఫిర్యాదులు నమోదయ్యాయి. ముఖ్యంగా కర్నూలు రూరల్ పోలీస్ స్టేషన్‌లో పని చేసిన సమయంలో ఓ ట్రాక్టర్ డ్రైవర్‌ను డబ్బుల కోసం తీవ్రంగా వేధించిన ఘటన అప్పట్లో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. వేధింపులను తట్టుకోలేక ఆ డ్రైవర్ ఆత్మహత్యయత్నం పాల్పడగా, ముందు సెల్ఫీ వీడియో విడుదల చేసి తన ఆవేదన వ్యక్తం చేయడం తీవ్ర చర్చకు దారి తీసింది. ఆ ఘటన అనంతరం హరిప్రసాద్‌ను సస్పెండ్ చేసిన ఉన్నతాధికారులు ఆయనకు కౌన్సెలింగ్ కూడా నిర్వహించినట్లు సమాచారం. అయితే ఆయన ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాకపోవడంతో వివాదాలు కొనసా గినట్టే అయ్యాయి. తాజాగా కొంత మంది మహిళల ఫోటోలను దుర్వినియోగం చేస్తూ బెదిరింపులకు పాల్పడినట్లు ఆరోపణలు రావడం పోలీస్ శాఖను ఉలిక్కిపడేలా చేసింది. మహిళలను మానసికంగా వేధించడం, అధికా రాన్ని అడ్డంగా పెట్టుకొని ఒత్తిళ్లు తేవడం వంటి ఫిర్యాదులతో బాధితులు ఉన్నతా ధికారులను ఆశ్రయించారు. దీనిపై లోతైన విచారణ చేపట్టిన అధికారులకు ఆరోపణల్లో వాస్తవాలు ఉన్నట్లు తేలినట్లు తెలిసింది. దీంతో శాఖ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా వ్యవహరించిన హరిప్రసాద్ పై కఠిన చర్యలు తీసుకుంటూ డీఐజీ డాక్టర్ కోయి ప్రవీణ్ డిస్మిస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఘటన పోలీస్ శాఖలో మరోసారి సంచలనంగా మారింది. ప్రజలకు భరోసా ఇవ్వాల్సిన కొందరు అధికారులు అధికారాన్ని దుర్వినియోగం చేస్తే శాఖ ప్రతిష్ట దెబ్బతింటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపాలి

**టెక్నాలజీతో నేర నియంత్రణ మరింత పటిష్టం**

**: జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్**





**విజయనగరం మే 13 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** విజయనగరం జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణపై పోలీసు అధికారులు మరింత అప్రమత్తంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్, ఐపీఎస్ ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన నేర సమీక్ష సమావేశంలో వివిధ పోలీసు స్టేషన్లలో నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్, ఎన్‌డీపీఎస్, పోక్సో, అట్రాసిటీ, మిస్సింగ్, చోరీ, రోడ్డు ప్రమాదాలు, సోషల్ మీడియా సంబంధిత కేసుల పురోగతిని ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిరంతరం నిఘా కొనసాగించాలని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై పీడీ యాక్ట్ ప్రయోగించడంలో వెనుకాడవద్దన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా గ్రామాలు, వార్డుల్లో పర్యటనలు నిర్వహించి, శాంతిభద్రతలకు భంగం కలిగించే అంశాలను ముందుగానే గుర్తించాలని సూచించారు. అల్లర్లకు పాల్పడే అవకాశమున్న వ్యక్తులను బైండోవర్ చేయడంతో పాటు హిస్టరీషీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు.గంజాయి అక్రమ రవాణా, విక్రయాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత నిందితులపై హిస్టరీషీట్లు ప్రారంభించాలని ఎస్పీ పేర్కొన్నారు. మహిళల భద్రత, సైబర్ నేరాల నియంత్రణ, రహదారి భద్రత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ లేని ప్రయాణం, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ వంటి ఉల్లంఘనలపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని పేర్కొన్న ఎస్పీ, అపార్ట్‌మెంట్లు, వ్యాపార సముదాయాలు, కాలనీల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలను చైతన్యపరచాలని సూచించారు. రాత్రి గస్తీ, పెట్రోలింగ్ ముమ్మరం చేయడంతో పాటు నేరాలకు అవకాశం ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కేసుల దర్యాప్తులో ఈ-సాక్ష్య యాప్ వినియోగాన్ని తప్పనిసరి చేస్తూ, ఫోటోలు, వీడియోలను డిజిటల్ ఆధారాలుగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు.అదృశ్యమైన వ్యక్తుల ఆచూకీ కోసం సీసీటీవీ-360 యాప్, ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీ వినియోగించాలని ఎస్పీ పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, పోక్సో, మహిళలపై దాడులు, ఎన్‌డీపీఎస్ కేసులపై సమీక్ష నిర్వహించి, దర్యాప్తు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డీఎస్పీలు ఆర్.గోవిందరావు, ఎస్.రాఘవులు, ఎం.వీరకుమార్, న్యాయ సలహాదారు వై.పరశురాం, పలువురు సీఐలు, ఎస్ఐలు, పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఎస్ఎస్ ట్యాంక్ లో మృతి దేహాలు: ఎమ్మార్పీఎస్ నాయకులు స్వామిదాస్ మాదిగ



**గుంతకల్లు మే 13 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మునిసిపల్ టౌన్ ఎస్ఎస్ ట్యాంక్ (సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్) నందు ఒక వ్యక్తి మృతదేహం లభ్యం కావడం మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఎస్ ఎస్ ట్యాంక్ లో మృతదేహాలు లభ్యమవుతున్నాయి అధికారుల పర్యవేక్షణ లోపాన్ని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి, కేఎల్ స్వామిదాస్ మాదిగ ఖండించారు. స్వామి దాస్ మాదిగ మాట్లాడుతూ గత నెల రోజుల క్రితం ఎస్ ఎస్ ట్యాంక్ లో ఒక విద్యార్థి పడి చనిపోవడం, ఈనెల 12న ఇంకొక వ్యక్తి మున్సిపల్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ త్రాగునీరు లో పడి మృతి చెందడం బాధాకరం, ఈ నీటిని గుంతకల్ మునిసి పాలిటీ ప్రజలు త్రాగడానికి ఉపయోగించడం వలన ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, నీరు కలుషితం కావడంవల్ల ఆ నీటిని ప్రజలు తాగడం వలన జ్వరము దగ్గు విరోచనాలు రావడం జరుగుతుంది. దీనివల్ల ప్రజలు అస్వస్థత కు గురై చున్నారు. అంతేకా కుండా గతంలో పర్యవేక్షణ లోపం వల్ల ఎస్ఎస్ ట్యాంక్, విద్యుత్ మోటార్లు కూడా చోరీకి గురి కావడం, దొంగలిం చినారని, దినపత్రికలలో వార్తల రావడం జరిగింది. దీనికంతటికీ కారణం అధికారుల పర్యవేక్షణ లోపం, విధుల నిర్లక్ష్యం అని తెలియ జేస్తూ, సంబంధిత జిల్లా కలెక్టర్ వారు ఈ విషయాల న్నీటిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకొ ని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా గట్టి నిఘాను పెంచి ప్రజల ఆయురారోగ్యాలను కాపాడాలని, గౌరవ జిల్లా కలెక్టర్ వారిని కోరుతూ, సంబంధిత నిర్లక్ష్యం వహించి న అధికారులపై చర్యలు తీసుకొని, ప్రజలందరికీ త్రాగునీరు కలుషితం కాకో కుండా స్వచ్ఛమైన శుద్ధమైన నీరునందించి ప్రజల ఆయురా రోగ్యాలను కాపాడాలని గౌరవ జిల్లా కలెక్టర్ వారిని కోరుతూ పత్రికా ద్వారా కలెక్టర్ స్వామిదాస్ మాదిగ తెలిపారు.

## వృద్ధురాలి ఆత్మహత్య: ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజాజ్యోతి)** గొల్లప్రోలు, మే 13:మండలంలోని ఏ. విజయనగరం గ్రామంలో ఓ వృద్ధురాలు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసుల కథనం ప్రకారం... గ్రామంలోని రామాలయం వీధిలో నివాసం ఉంటున్న మందపాటి సత్యవతి తల్లి ఈపూరి అప్పాయ్యమ్మ (83) గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలు, అనారోగ్యంతో బాధపడుతున్నారు. నడవలేని స్థితిలో ఉన్న ఆమె, జీవితంపై విరక్తి చెంది చనిపోవాలని నిర్ణయించుకున్నారు.ఈ క్రమంలో గత నెల 30వ తేదీ మధ్యాహ్నం 3:30 గంటల సమయంలో ఇంట్లో చెదల కోసం ఉంచిన మందును ఆమె తాగారు. గమనించిన కుమార్తె, బంధువులు వెంటనే ఆమెను పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాకినాడలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో బుధవారం (మే 13) తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో అప్పాయ్యమ్మ మృతి చెందారు. మృతురాలి మనవడు మందపాటి సుబ్రహ్మణ్యేశ్వర వర్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లప్రోలు పోలీస్ స్టేషన్ ఎస్సై నౌడ్ రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వేసవి సెలవులు ఇవ్వని కార్పొరేట్ ప్రైవేట్ జూనియర్ కళాశాలల పై తక్షణమే చర్యలు తీసుకోవాలి

**ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి లతీఫ్**



**నంద్యాల:మే=13 ప్రజాజ్యోతి** విద్యార్థులతో నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ జూనియర్ కళాశాలల పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి లతీఫ్ డిమాండ్ చేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆళ్లగడ్డ పట్టణంలో ప్రస్తుతం 41 నుండి 43 డిగ్రీల వరకు తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి తరగతులు నిర్వహించడం ఆందోళనకరమని పేర్కొన్నారు.ఆళ్లగడ్డ ప్రాంతాల్లో ఇంటర్ మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభించడం, రెండో సంవత్సరం పూర్తయిన విద్యార్థులకు ఈఏపిసెట్(ఎంసెట్)పేరుతో ప్రత్యేక తరగతులు నిర్వహించడం నిబంధనలకు విరుద్ధమని తెలిపారు.ఇంటర్ బోర్డు మార్గదర్శకా లను ఉల్లంఘిస్తూ నిర్వహిస్తున్న ఈ తరగతులు విద్యార్థుల భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపడమేకాకుండా వారి ఆరోగ్యానికి ప్రమాదకరమ ని హెచ్చరించారు. ఇంటర్ జూనియర్ కళాశాలలకు ఏప్రిల్ 24 నుండి జూన్ 1 వరకు సెలవులు మంజూరు చేసినట్లు ఇంటర్ బోర్డు స్పష్టం చేసినప్పటికీ అవి పట్టించుకోకపోవడం, జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యాహరించడం విడ్డురం గా ఉందన్నారు. దీనివల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మరుగున పడే అవకాశం ఉందన్నారు.

## రాచపల్లి గ్రామంలో మహిళ అదృశ్యం

**-- ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వండి**

**-- ఎస్సై లక్ష్మీకాంతం**



**కాకినాడ జిల్లా మే 13(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం రాచపల్లి గ్రామానికి చెందిన షేక్ సత్తార్ బీబి (50), భర్త షేక్ సుభాన్,దూదేకుల సామాజిక వర్గానికి చెందిన మహిళ అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది.ఈ నెల 8వ తేదీ ఉదయం 9 గంటల సమయంలో ఆమె మతి స్థిమితం లేకుండా ఇంటి నుండి బయటకు వెళ్లినట్లు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం తెలియజేశారు.ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.ఆమె నడుచుకుంటూ పేరవరం జంక్షన్ ఎన్ హెచ్ 16 వరకు వెళ్లినట్లు సమాచారం ఉంది.ఆ తర్వాత నుంచి ఆమె ఆచూకీ తెలియరాలేదని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఆమె అదృశ్యమైన విషయంపై కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.తప్పిపోయిన సమయంలో ఆమె పసుపు రంగు చీర ధరించి ఉన్నట్లు తెలిపారు.ఆమె ఆచూకీ తెలిసినవారు భర్త షేక్ సుభాన్-7013743911,ప్రత్తిపాడు ఎస్సై-9440796570,ప్రత్తిపాడు సిఐ-9440796530 నెంబర్లకు వెంటనే సమాచారం అందించాలని తెలిపారు.

## చేబ్రోలు కోటలంక చెరువు అభివృద్ధికి రూ.50 లక్షల నిధులు మంజూరుజనసేన నాయకుల కృషితో

## నిధుల విడుదలకూటమి ప్రభుత్వానికి, పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడులకు గ్రామస్తుల కృతజ్ఞతలు

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలోని కోటలంక వారి చెరువు సమగ్ర అభివృద్ధికి ఉపాధి హామీ పథకం ద్వారా రూ.50 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో చెరువు పరిసరాల్లో వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, చిల్డ్రన్ పార్క్ వంటి ఆధునిక సౌకర్యాలను నిర్మించనున్నారు. ఈ నిధుల మంజూరుపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**జనసేన నాయకుల ప్రత్యేక కృషి**

ఈ నిధుల మంజూరు వెనుక చేబ్రోలు జనసేన నాయకులు, జనసైనికుల కృషి ఎంతో ఉందని. వారు జిల్లా, రాష్ట్ర అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ, అధికారులను స్వయంగా చెరువు గట్టు వద్దకు తీసుకెళ్లి పరిశీలింపజేశారు. ఈ ప్రాజెక్ట్ ప్రాధాన్యతను అధికారులకు వివరించి, నిధులు త్వరగా మంజూరయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఈ సందర్భంగా చొరవ చూపిన జనసేన నాయకులకు, సహకరించిన జనసైనికులకు గ్రామస్తులు హృదయ పూర్వక అభినందనలు తెలియ జేశారు. కూటమి ప్రభుత్వానికి ధన్యవా దాలు: గ్రామాభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పిఠాపురం శాసనస భ్యులు, రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, మరియు కూటమి పార్టీల నాయకులకు చేబ్రోలు గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు ప్రకటించారు. "గ్రామాభివృద్ధే లక్ష్యంగా... ప్రజాసేవే ధ్యేయంగా..." కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోందని స్థానికులు కొనియాడారు. ఈ నిధులతో చేబ్రోలు గ్రామం మరింత సుందరంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



# పదిలో ప్రతిభకు ప్రోత్సాహం

### – చిన్నకేశంపల్లె విద్యార్థులకు టిడిపి సమన్వయకర్త రితీష్ రెడ్డి నగదు బహుమతి.

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మే 13 (ప్రజా జ్యోతి)** పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలను సాధించిన చిన్నకేశంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు బద్వేలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త కె.రితీష్ రెడ్డి ప్రోత్సాహకంగా నగదు బహుమతిని అందజేశారు. బుధవారం సాయంత్రం బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని చిన్నకేశంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సందర్శించిన రితీష్ రెడ్డి ఆ పాఠశాలలో 10వ తరగతిలో అత్యుత్తమ ఫలితాలను సాధించిన టి.అభిషేక్(551), ఎ.దీక్షిత(535), కె.శ్రీదేవి లకు ఒక్కొక్కరికి 5000 చొప్పున ప్రోత్సాహ బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా రితీష్ రెడ్డి మాట్లాడుతూ సరైన అవకాశాలు కల్పిస్తే ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఫలితాలు సాధిస్తామని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు నిరూపించారన్నారు. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో అద్భుత ఫలితాలు సాధించడం గర్వకార ణమన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలల పై ప్రత్యేక దృష్టి సారించారని, విద్యార్థులకు ప్రభుత్వం నుండి అందాల్సిన సంక్షేమ పథకాలన్నింటినీ సకాలంలోనే అందజేశారని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి , సమస్యలను పరిష్కరించడంతోపాటు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతికి కృషి చేశారని తెలిపారు. చిన్నకేశంపల్లె ప్రభుత్వ పాఠశాలలో చక్కటి మార్కులతో రాణించడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థుల ప్రగతికి కృషిచేసిన ప్రధానోపాధ్యాయుడిని, ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. వందరోజుల యాక్షన్ ప్లాన్ సత్ఫలితాలను సాధించేందుకు దోహదపడిందని ఆయన పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా చిన్నకేశం పల్లెలో అద్భుత ఫలితాలు సాధించేందుకు ఇప్పటి నుండే ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడి బయన పల్లె నుండి శ్రీనివాసపురం మీదుగా చిన్న కేశంపల్లె, చెన్నం పల్లె వరకు ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేయిస్తామని ఆయన హామీ ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంజి పెంచలయ్య మాట్లాడుతూ తమ పాఠశాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త రితీష్ రెడ్డి అభినందించడం ఆనందంగా ఉందన్నారు. సమిష్టిగా ఉపాధ్యాయుల కృషితోనే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో ఫలితాలను సాధించేందుకు ఉపాధ్యాయుల సహకారంతో ముందుకు సాగుతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓ.ప్రతాప్ రెడ్డి, జయరామి రెడ్డి, రామచంద్రా రెడ్డి, ఉపాధ్యాయులు రాజ్ కుమార్ రెడ్డి, సుబ్బారాయుడు, పీరాన్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.



# పేదల ఆరోగ్య సంజీవని సీఎం రిలీఫ్ ఫండ్

**కూటమి ప్రభుత్వంలో ప్రజా ఆరోగ్యానికి పూర్తి భరోసా...!!**

**మైలవరం నియోజకవర్గంలో యుద్ధప్రాతిపదికన ఎల్.ఓ.సీల జారీ...!!**

**ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారి సూచనలతో ఎల్.ఓ.సీలను అందజేసిన...!!**

**తెదేపా నాయకులునేడు రూ.9,13,963ల విలువైన మూడు ఎల్.ఓ.సీలు మంజూరు...!**







**జి.కొండూరు :( మే 13,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి పూర్తి భరోసా కల్పిస్తోంది. అనారోగ్యానికి గురైన పేదలకు వైద్య చికిత్సల నిమిత్తం లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసి)లను మైలవరం నియోజకవర్గంలో యుద్ధప్రాతిపదికన మంజూరు చేస్తున్నారు. మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు సూచనలతో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఎల్.ఓ.సిలను లబ్ధిదారులకు అందజేస్తున్నారు. మైలవరం నియోజక వర్గ వ్యాప్తంగా అనారోగ్యంతో బాధపడుతున్న ముగ్గురికి బుధ వారం ఒక్కరోజే సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.9,13,963ల ఎల్.ఓ.సిల రూపంలో మంజూరయ్యాయి. విజయవాడలో రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లికి చెందిన ఎ.దశరథకు రూ.7లక్షలు, రెడ్డిగూడెం మండలం కూనపరాజుపర్వకు చెందిన ఎం.మామిళ్లయ్యకు రూ.1,68,950లు, జి.కొండూరు మండలం వెల్లటూరు చెందిన ఈ.సుశీలకు రూ.45,013 లు ఎల్.ఓ.సిలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరయ్యాయి. వీటిని ఆయా గ్రామాల్లో లబ్ధిదారులకు స్థానిక నాయకులు అందజేశారు. పేదల ఆరోగ్యానికి భద్రత, భరోసా కల్పిస్తున్న కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబు గారికి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి, మంత్రి లోకేష్ గారికి, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు గారికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# బూరగాం లో 'స్వచ్ఛ పథం' కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీ ఆర్.

**ప్రజా జ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం** ప్రతి బుధవారం పరిశుభ్రతకే ప్రాధాన్యం: ఎమ్మెల్యే ఎంజీఆర్ రహదారుల వెంట చెత్త నివారణే లక్ష్యం: ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు. పల్లెల్లో ఆరోగ్యకరమైన వాతావరణం కోసం 'స్వచ్ఛ పథం' ఒక విప్లవం: ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాతపట్నం మండలం బూరగాం గ్రామంలో ప్రతి బుధవారం నిర్వహించాల్సిన "స్వచ్ఛ పథం" కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొన్నారు. రహదారులు మరియు అంతర్గత రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్త కుప్పలను తొలగించి, గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఇందులో భాగంగా ఎమ్మెల్యే స్వయంగా పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తూ, రోడ్ల పక్కన ఉన్న వ్యర్థాలను తొలగించే ప్రక్రియలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి బుధవారం గ్రామాల్లో "స్వచ్ఛ పథం" రోజుగా పాటించి, పల్లెలను సుందరంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. సేకరించిన చెత్తను తక్షణమే సంపద తయారీ కేంద్రాలకు ఎస్ డబ్ల్యు పిసి ఎస్ తరలించాలని అధికారులకు సూచించారు. గ్రామాల అభివృద్ధి కేవలం మౌలిక సదుపాయాలతోనే కాకుండా, పరిశుభ్రతతోనే సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామస్తులు ప్రభుత్వ అధికారులు, పారిశుధ్య కార్మికులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## తలసీమియా బాధిత చిన్నారికి హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు ఆర్థిక సాయం



**కాకినాడ జిల్లా మే 13(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ,మానవత్వమే మహోన్నత సేవ అనే భావనతో శంఖవరం గ్రామానికి చెందిన యువకులు హెల్పింగ్ హ్యాండ్స్ పేరుతో గత మూడు సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.దీనిలో భాగంగా కాకినాడకు చెందిన పాటి కేశవి తల సీమియా వ్యాధితో బాధపడుతుంది.విషయం తెలుసుకున్న హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు తమ వంతు ఆర్థిక సాయం సమకూర్చి బుధవారం కాకినాడ వెళ్లి బాధిత చిన్నారికి హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యుల్లో ఒకరైన దాసరి గంగాధర్ చేతుల మీదుగా రూ.40000 ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా దాసరి గంగాధర్ మాట్లాడుతూ తల సీమియా వ్యాధితో బాధపడుతున్న ఆరు సంవత్సరాల చిన్నారికి చికిత్సకు భారీ ఖర్చు అవుతుందని,చిన్నారి తల్లిదండ్రులు నిరుపేద కుటుంబం ప్రతి ఒక్కరూ మానవత్వంతో చిన్నారికి అండగా నిలబడాలని కోరారు.

## తిరుమల సమాచారం:



**నంద్యాల:మే=13 ప్రజాజ్యోతి** తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ ఉచిత దర్శనం కోసం 24 కంపార్ట్మెంట్ల లో వేచి ఉన్న భక్తులు సర్వదర్శనం భక్తులకు 14 గంటల సమయం పడుతుంది. 300 రూ..శీఘ్రదర్శనంకు 3-4 గంటల సమయం పడుతుంది.సర్వ దర్శనమ్ టోకెన్ పొందిన భక్తులకు 4-6 గంటల సమయం పడుతుంది. నిన్న స్వామివారిని దర్శించు కున్న భక్తుల సంఖ్య 80,389 నిన్న స్వామివారికి తలనీలాలు సమర్పించిన భక్తుల సంఖ్య 32,213 నిన్న స్వామి వారి హుండీ ఆదాయం: 3.50 కోట్లు లిఓం నమో వేంకటేశాయ.

## పేదల ఆరోగ్య భద్రత... ముఖ్య మంత్రి సహాయ నిధి టీడీపీ నాయకులు...!!



**జి.కొండూరు :( మే 13,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ సూచనలతో...పినపాక గ్రామంలో లబ్దిదారులకు జి.కొండూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు మంగళవారం సాయంత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మైలవరం నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా సీఎం ఆర్ ఏఫ్ మంజూరు. చేస్తున్నారన్నారు.అనారోగ్యానికి గురై ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి సంజీవనిలా పనిచేస్తోందన్నారు.అలాగే జి.కొండూరు మండలం పినపాక గ్రామానికి చెందిన మార్త హేమలత కి రూ. 67, 113 /- మంజూరయ్యాయన్నారు.పేదల ఆరోగ్యానికి భద్రత, భరోసా కల్పిస్తున్న కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబు కి, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాలి శ్రీనివాసరావు, కలేకూరి రవి కుమార్, గంగాదేవి చెరువు నీటి సంఘం అధ్యక్షులు వాకదాని నాగేశ్వరరావు, కృష్ణ మిల్క్ యూనియన్ పినపాక సొసైటీ అధ్యక్షులు నక్కనబోయిన గోపాలరావు, బూత్ కన్వీనర్ నక్కనబోయిన సాంబశివరావు, గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నక్కనబోయిన సాంబయ్య, గాలి రామారావు, పజ్జూరు అనిల్ కుమార్, ఉంద్రకొండ నాగరాజు (బుల్లి), నక్కనబోయిన రాంబాబు, నారగాని సీతారామయ్య, సగ్గుర్తి రాంబాబు (మరియదాసు), నక్కనబోయిన కృష్ణారావు, సింహాద్రి సాంబశివరావు, నక్కనబోయిన నాగరాజు, బొర్రా చంద్రశేఖర్, ప్రత్తిపాటి మనోహర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## యల్లమ్మ దేవి ఆలయ నిర్మాణం కోసం లక్ష రూపాయలు అందజేసిన ఎమ్మెల్యే అమిలినేని



**కంబదూరు మే 13(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** అనంతపురం జిల్లా కంబదూరు మండలం గుద్దేళ్ల గ్రామంలో యాదవ సోదరుల కుల దైవం యల్లమ్మ దేవి ఆలయం అసం పూర్తిగా ఆగిపోయిందని సాయం చేయమని అడగ్గా పనులు ప్రారంభించేందుకు తక్షణం ఒక లక్ష రూపాయలను తన స్వంత నిధులను యాదవ సోదరులకు అందజేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు.

# గుద్దేళ్ల గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు





**కంబదూరు, మే 13(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల పరిధిలోని గుద్దేళ్ల గ్రామంలో కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు బుధవారం నాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేసిన మహనీయుడు స్వర్గీయ ఎన్టీ రామారావు అని కొనియాడారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన నటసార్వభౌముడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. తెలుగువారు గర్వించదగ్గ నాయకుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. గ్రామ ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతోనే ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ విపక్ష నేత కరణం రామ్మోహన్ చౌదరి, మండల కన్వీనర్ శివన్న, ఎర్రి స్వామి, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నవారు

# కర్నూలు ఘటనపై యువజన విభాగం ఆగ్రహం



**బాపట్ల మే 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రాష్ట్రంలో వైఎస్సార్సీపీ యువజన నాయకులను లక్ష్యంగా చేసుకుని పోలీసులు వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ బాపట్లలో వైఎస్సార్సీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల కర్నూల్‌లో వైఎస్సార్సీపీ టౌన్ అధ్యక్షుడు బాలును టార్గెట్ చేస్తూ జరిగిన ఘటనలను ఖండిస్తూ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా ఆదేశాల మేరకు, బాపట్ల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ని కిట్టు నాయకత్వంలో, జిల్లా అధ్యక్షుడు కొక్కిలిగడ్డ చెంచయ్య ఆధ్వర్యంలో ఈ నిరసన చేపట్టారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నట్టుగా వ్యవహరిస్తూ ప్రతిపక్ష యువజన నాయకులను పోలీసుల ద్వారా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారు విమర్శించారు. ప్రజాస్వామ్యంలో విభిన్న అభిప్రాయాలను అణచివేయడం సరికాదని, రాజకీయ కక్షసాధింపులతో కేసులు పెట్టడం, బెదిరింపులకు పాల్పడడం ఆపాలని నాయకులు డిమాండ్ చేశారు. యువత గొంతును నొక్కే ప్రయత్నాలు ఎంత చేసినా ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి నక్క వీరారెడ్డి, రాష్ట్ర సెక్రటరీలు దొంతిబోయిన జయభారత్ రెడ్డి, జెల్లీ జోషికాంత్, చీరాల ప్రసాద్ రెడ్డి, జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు కోదండ, జిల్లా సెక్రటరీ ఎల్లావుల నాని, జిల్లా యువజన విభాగం సెక్రటరీ అక్కల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కృపా సుమన్, జిల్లా సెక్రటరీ ఆట్ల ప్రసాద్ రెడ్డి, బాపట్ల నియోజకవర్గ అధ్యక్షుడు, బాపట్ల పట్టణ అధ్యక్షులు ఊరబిండి గోపి, బాపట్ల రూరల్ అధ్యక్షులు రవితేజ, కర్లపాలెం మండల అధ్యక్షులు చిక్కాల సాగర్, పీవీ పాలెం మండల అధ్యక్షులు షేక్ మౌలాలి, బాపట్ల పట్టణ ఉపాధ్యక్షులు సురేంద్ర అక్రమ్, బాపట్ల మండల ఉపాధ్యక్షులు ఐల ఏసుబాబు, కర్లపాలెం ఉపాధ్యక్షులు రవీంద్రతో పాటు జిల్లాలోని పలు నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాత వెంకటాయపాలెంలో త్రాగునీటి సంక్షోభం





## మోటర్ పాడై ఐదు రోజులుగా నీరులేక గిరిజనుల ఇబ్బందులు

**కూనవరం, మే 13 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా రంపచోడ వరం నియోజకవర్గం కూనవరం మండలం వెంకటాయపాలెం పంచాయతీ పరిధిలోని పాత వెంకటాయపాలెం గ్రామంలో తీవ్ర త్రాగునీటి సమస్య నెలకొంది. గ్రామానికి త్రాగునీరు అందించే మోటర్ పాడై దాదాపు ఐదు రోజులు కావడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో ఉన్న చేతి పంపులు కూడా రిపేర్ అయి అరకొరగా మాత్రమే నీరు అందుతున్న పరిస్థితి ఉంది. వేసవి కాలం కావడంతో గ్రామంలోని గిరిజనులు అందుబాటులో ఉన్న ఒక్క చేతి పంపు వద్ద ఎండలో గంటల తరబడి నీటి కోసం వేచి చూడాల్సి వస్తోంది. ఈ సమస్య కారణంగా మహిళలు, చిన్నారులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. త్రాగునీటి కొరత వల్ల రోజువారీ పనులు కూడా దెబ్బతింటున్నాయని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి మోటర్ మరమ్మతులు చేసి గ్రామంలో త్రాగునీటి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పాతపట్నం మాజీ ఎమ్మెల్యే.."చుక్క పగడాలమ్మ" అనారోగ్యంతో మృతి..

**మెలియాపుట్టి (ప్రతినిది) ప్రజా జ్యోతి మే 13** పాతపట్నం మాజీ ఎమ్మెల్యే.."చుక్క పగడాలమ్మ" అనారోగ్యంతో మృతి..శ్రీకాకుళం జిల్లాలోని పాతపట్నం నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు చుక్క పగడాలమ్మ(కాంగ్రెస్) అనారోగ్యంతో కన్నుమూశారు. మెలియాపుట్టి మండలం ముక్తాపురం గ్రామానికి చెందిన ఆమె గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ పరిస్థితి విషమించడంతో తుదిశ్వాస విడిచారు పగడాలమ్మ మృతి వార్త తెలియగానే ముక్తాపురం గ్రామంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా విషాద ఛాయలు అల ముకున్నాయి. నియోజకవర్గ అభి వృద్ధికి ఆమె చేసిన కృషిని మరియు ప్రజలతో ఆమెకు ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా పలువురు సీనియర్ నాయకులు, రాజకీయ ప్రముఖులు గుర్తు చేసుకుంటున్నారు. సామాన్య కుటుంబం నుండి వచ్చి ప్రజా ప్రతినిధిగా ఎదిగిన ఆమె ప్రస్థానం స్ఫూర్తిదా యకమని కొనియా డుతున్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే భౌతిక కాయాన్ని సందర్శించేందుకు అభిమానులు మరియు కార్యకర్తలు ముక్తాపురం గ్రామానికి భారీగా తరలివస్తున్నారు.



## పెద్దమ్మ జాతరలో పాల్గొన్న కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె :మే=13 ప్రజాజ్యోతి** బనగానపల్లె నియోజకవర్గంలోని సంజామల మండల కేంద్రంలో పెద్దమ్మ జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తల ఆహ్వానం మేరకు విందు కార్యక్రమానికి హాజరు అయిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆవుకు మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి వైఎస్సార్సీపీ నాయకులు చల్లా విక్రాంత్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి,వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోచా శీలా రెడ్డి,వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి అంబటి రవి రెడ్డి,మండల వైస్ ఎంపీపీ డి చిన్న బాబు,వైఎస్సార్సీపీ నాయకుడు భీమిరెడ్డి ప్రతాప్ రెడ్డి,,వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గోన్నారు.

## హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

**జిల్లా ఎస్పీ ఆదేశాలతో బాపట్లలో ప్రత్యేక తనిఖీలు**




**బాపట్ల మే 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల ప్రాణ భద్రతే లక్ష్యంగా బాపట్ల పట్టణ పోలీసులు ట్రాఫిక్ నియమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాలతో, బాపట్ల టౌన్ సీఐ రాంబాబు ఆధ్వర్యంలో మేరకు బుధవారం అంబేద్కర్ సర్కిల్ వద్ద హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారిపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పట్టణ ఎస్ఐ విజయ్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్న వాహనదారులను ఆపి జరిమానాలు విధించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిని హెచ్చరిస్తూ, హెల్మెట్ ప్రాణ రక్షణలో ఎంత కీలకమో అవగాహన కల్పించారు. ప్రమాదాలు జరిగినప్పుడు తలకు తీవ్ర గాయాలు కాకుండా రక్షించేది హెల్మెట్ మాత్రమేనని, కేవలం జరిమానాల కోసమే కాకుండా కుటుంబ సభ్యుల భద్రత దృష్ట్యా కూడా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పోలీసులు సూచించారు. యువత నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో పోలీసులు కఠిన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు భద్రతపై పోలీసులు తీసుకుంటున్న చర్యలను బాపట్ల ప్రజలు అభినందిస్తున్నారు. ప్రజల ప్రాణాలను కాపాడే దిశగా పోలీసులు చేపడుతున్న ఈ కార్యక్రమం మంచి నిర్ణయమని పలువురు పేర్కొంటూ పోలీసు శాఖకు ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి ప్రత్యేక తనిఖీలు రాబోయే రోజుల్లో కూడా కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు.

## మైనర్ల రక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

**పోక్సో చట్టంపై వ్యవసాయ కళాశాలలో అవగాహన సదస్సు**



**బాపట్ల మే 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్లలోని వ్యవసాయ కళాశాలలో పోక్సో చట్టం, 2012పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సూచనల మేరకు బాపట్ల మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో విద్యార్థులకు బాలల రక్షణ చట్టాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాపట్ల మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్యానల్ అడ్వకేట్ దగ్గుమల్లి కిరణ్ కుమార్ పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తైన బాలబాలికలను రక్షించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. చిన్నారులపై వేధింపులు, ఈవ్‌టీజింగ్, అసభ్య ప్రవర్తన, అనుమతి లేకుండా తాకడం, అశ్లీల చిత్రాలు లేదా వీడియోలు చూపించడం, చిత్రీకరించడం వంటి చర్యలు పోక్సో చట్టం ప్రకారం తీవ్రమైన...

## గృహప్రవేశశీలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్.పాతపట్నం** మండలం తెంబూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాకర్ల మల్లేశ్వరరావు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ శ్రీ మామిడి గోవిందరావు.

# మరదలు తనకు దక్కదని హత్య

**హైదరాబాద్ :** మే 7న సికింద్రాబాద్‌లోని చిలకలగూడలో సంచలనం సృష్టించిన యువకుడు యావన్ హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఇది పక్కా పథకం ప్రకారం జరిగిన 'ప్రీ ప్లాన్డ్ మర్డర్' అని సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షిత కృష్ణమూర్తి వెల్లడించారు. యువతిని పెళ్లి చేసుకోవాలని భావించిన బావ.. ఆమె ప్రేమ వ్యవహారం నచ్చక బీటెక్ విద్యార్థి హత్యకు ప్లాన్ చేశాడు. మరదలు తనకు దక్కదన్న భయంతో ఆమె ప్రియుడు యావన్‌ను ప్లాన్ చేసి యువతి కుటుంబ సభ్యుల సహకారంతో హత్య చేశాడని పోలీసులు తెలిపారు. 5 ప్రత్యేక బృందాలతో ఈ కేసు దర్యాప్తు చేసి మొత్తం 10 మందిని అరెస్ట్ చేయగా, వారిలో ఒకరు మైనర్ బాలుడు ఉన్నట్లు వెల్లడించారు. సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షిత కృష్ణమూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. యావన్, అమ్మాయి స్కూల్ రోజుల నుంచి ఫ్రెండ్స్. ఈ క్రమంలో గత రెండేళ్లుగా వీరిద్దరూ ప్రేమించుకుంటున్నారు. వీరి ప్రేమ విషయం తెలిసిన యువతి కుటుంబ సభ్యులు గతంలోనే యావన్‌ను హెచ్చరించారు. అయినప్పటికీ యావన్ తమ అమ్మాయి వెంట తిరుగుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు అమ్మాయి బావ అల్లబోయిన సాయికిరణ్ ఆమెను వివాహం చేసుకోవాలని భావించాడు. కుటుంబసభ్యులు సైతం అందుకు సిద్ధంగానే ఉన్నారు. వారు వినకపోవడంతో, యువతి బావ అల్లబోయిన సాయి కిరణ్ (ఎ1) హత్యకు ప్లాన్ వేశారు. సాయి కిరణ్ చిలకలగూడ పోలీస్ స్టేషన్‌లో అతడిపై గతంలో కేసులు ఉన్నాయి. యువతిని తాను పెళ్లి చేసుకోవాలని భావించిన సాయి కిరణ్, ఈ హత్యకు ప్రధాన సూత్రధారిగా వ్యవహరించారు.




అరెస్టైన నిందితుల వివరాలు
- ఏ1 సాయి కిరణ్ (అమ్మాయి బావ)
- ఏ2 రాజాం పరమేశ్(అమ్మాయి అన్న)
- ఏ3 రాజాం వంశీకృష్ణ
- ఏ4 రాజాం మనీశ్
- ఏ5 శ్రీగిరి రాహుల్
- ఏ6 కుచ్చుల శివనందన్
- ఏ7 రాజాం నరసింహ (అమ్మాయి తండ్రి)
- ఏ8 రాజాం శ్రీశైలం (అమ్మాయి బాబాయ్)
- ఏ9 రాజాం మల్లేశ్ (అమ్మాయి బాబాయి)
- ఏ10 మైనర్ బాలుడు

**5 రోజుల ముందే హత్యకు ప్లాన్..**

యావన్ హత్యకు ఐదు రోజుల ముందే నిందితులందరూ కలిసి రెక్కి నిర్వహించారు. మే 7 అర్ధరాత్రి యావన్‌ను ప్లాన్ ప్రకారం దాడి చేసి హత్య చేశారు. 16, 17 సార్లు కత్తితో పొడవగా తీవ్ర రక్తస్రావంతో అతడు చనిపోయాడు. యావన్ ఓ స్నేహితుడి ఇంటి వద్ద ఉన్నాడని తెలుసుకుని ఈ గ్యాంగ్ అక్కడికి వెళ్లి ఒక్కసారిగా యావన్‌పై కత్తితో దాడి చేయగా అతడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ కేసులో యువతి బావ, తండ్రి, బాబాయ్‌లు, సోదరుడు, కజిన్ బ్రదర్స్ సహా మొత్తం 9 మంది నిందితులతో పాటు ఒక మైనర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఐదు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు, నిందితుల వద్ద నుండి ఒక కత్తి, మొబైల్ ఫోన్లు, బైక్ స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్లో ఇద్దరికి గాంజా పరీక్షల్లో పాజిటివ్ వచ్చిందని డీసీపీ వెల్లడించారు. డ్రగ్స్ టెస్టులో ఏ5 శ్రీగిరి రాహుల్, ఏ6కుచ్చుల శివనందన్‌కు గంజాయి పాజిటివ్ వచ్చినట్లు గుర్తించారు. నిందితుల్లో సగం మంది 21, 22 ఏళ్లలోపే వారే ఉన్నారు. చిన్న వయసులోనే యువకులు హత్య కేసుల్లో ఇరుక్కుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని.. దురలవాట్ల కారణంగానే ఇలా ప్రవర్తిస్తున్నారని డీసీపీ రక్షిత కృష్ణమూర్తి పేర్కొన్నారు.

# బండి భగీరథ్ పై పోస్టర్లు.. అరెస్ట్ చేస్తామంటున్న పోలీసులు

**హైదరాబాద్ :** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్న సంగతి తెలిసిందే. మైనర్ బాలికపై అత్యాచారం, వేధింపుల వంటి ఆరోపణలతో బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు కాగా.. ఈ కేసులో సిట్ అధికారులు విచారణ కూడా జరుపుతున్నారు. ఈ క్రమంలోనే ఇవాళ విచారణకు హాజరు కావాలంటూ.. నిన్ననే సిట్ అధికారులు బండి భగీరథ్‌కు నోటీసులు జారీ చేయడం తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ నేపథ్యంలోనే ఆయన ఇవాళ ఇప్పటివరకు విచారణకు హాజరు కాకపోవడం గమనార్హం. మరోవైపు.. ఇవాళ తెల్లవారుజామునే హైదరాబాద్ నగర వ్యాప్తంగా బండి భగీరథ్ పరారీలో ఉన్నాడు అంటూ పోస్టర్లు కనిపించడం తీవ్ర కలకలం రేపుతోంది. హైదరాబాద్ నగరంలోని ప్రముఖ ప్రాంతాలైన జూబ్లీహిల్స్ బస్ స్టాండ్ (జేబీఎస్), సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఖైరతాబాద్ వంటి రద్దీగా ఉండే ప్రదేశాల్లో.. పెద్ద ఎత్తున పోస్టర్లు అంటించారు. ఆ పోస్టర్లపై బండి సంజయ్, బండి భగీరథ్ కలిసి ఉన్న ఫోటోలను ప్రింట్ చేయించారు. ఇక అందులో 'బండి భగీరథ్ పరారీలో ఉన్నాడు!' అంటూ పైన రాసి ఉంది. ఇక కింద.. 'కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు, పోక్సో కేసులో నిందితుడు బండి భగీరథ్ కనిపించడం లేదు. ఆచూకీ తెలిస్తే సమీప పోలీస్ స్టేషన్‌లో తెలియజేయండి!' అని రాసి ఉంది. తెలుగుతోపాటు ఇంగ్లీష్‌లలో రాసి ఉన్న పోస్టర్లను కూడా గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి అంటించినట్లు తెలుస్తోంది. అయితే ఈ పోస్టర్లను బుధవారం రోజున తెల్లవారుజామున జీహెచ్ఎంసీ సిబ్బంది కొందరు తొలగించారు. ఈ క్రమంలోనే రోడ్లపై వెళు తున్న పలువురు వాహనదారులు ఆగి.. ఎందుకు తొలగిస్తున్నారంటూ ప్రశ్నించారు. మరోవైపు.. హైదరాబాద్ మెట్రో రైలులో కూడా కొంతమంది వ్యక్తులు.. పోస్టర్లు పట్టుకుని.. బండి భగీరథ్ అనే వ్యక్తి కనిపించడం లేదని.. తెలిస్తే డయల్ 100కు ఫోన్ చేయాలని ప్రచారం చేశారు. ఇక గత కొన్ని రోజులుగా బండి భగీరథ్ సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఉంచాడని.. అతడి ఆచూకీ ఇంకా దొరకలేదని పోలీసులు పేర్కొంటున్నారు. ఇక ఈ కేసులో దర్యాప్తు చేస్తున్న కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ నేతృత్వంలోని సిట్.. బండి భగీరథ్ ఇవాళ మధ్యాహ్నం 2 గంటలకు విచారణకు హాజరు కావాలని మంగళవారం రోజునే నోటీసులు జారీ చేసినప్పటికీ.. అతడు రాకపోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మరోవైపు.. తనపై నమోదైన పోక్సో కేసును కొట్టివేయాలంటూ.. బండి భగీరథ్ ఇటీవలె తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం గమనార్హం. అయితే ఆ పిటిషన్ గురువారం విచారణకు రానుంది.

**అమ్మాయి మైనర్ కాదా....**

గత కొన్ని రోజులుగా తెలంగాణ వ్యాప్తంగా పెను సంచలనం రేపిన బండి భగీరథ్ పోక్సో కేసు వ్యవహారంలో సినిమాను మించిన ట్విస్ట్‌లు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే బాలిక తల్లి బండి భగీరథ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేయగా.. మొదట పట్టించుకోలేదని.. ఆ తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరేడ్ గ్రౌండ్స్ సభలో తల్లికుమార్తెలం ఆత్మహత్య చేసుకుంటామని తేల్చి చెప్పడం, సోషల్ మీడియాలో బండి భగీరథ్‌కు సంబంధించిన ఫోటోలు, వీడియోలు, ఆడియోలు వైరల్ కావడం.. రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదనే విమర్శల నేపథ్యంలో.. బండి భగీరథ్‌పై పోక్సో కేసును నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై పోలీసులు సరైన సమయంలో చర్యలు తీసుకోలేదంటూ వచ్చిన వార్తలపై ఆగ్రహం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. డీజీపీ సీవీ ఆనంద్‌కు ఆదేశాలు జారీ చేయగా.. సిట్ ఏర్పాటు చేసి విచారణ జరుపుతున్నారు. అయితే తాజాగా ఈ కేసులో మరో కోణం వెలుగులోకి వచ్చింది. బండి భగీరథ్ కేసులో బాధితురాలిగా పేర్కొంటున్న బాలిక వయసుపై ఇప్పుడు తీవ్ర చర్చ జరుగుతోంది. బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదైన నేపథ్యంలో అసలు బాధితురాలు వయసు కీలకంగా మారింది. ఆ బాలికకు 2 వేర్వేరు బర్త్ సర్టిఫికెట్లు ఉన్నట్లు ప్రచారం జరగడం ఈ కేసులో బిగ్ ట్విస్ట్‌గా మారింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) అధికారులు జారీ చేసిన బర్త్ సర్టిఫికెట్‌లో ఆ బాలిక పుట్టిన తేదీ 2008 ఆగస్ట్ 12వ తేదీ అని ఉంది. అదే రాష్ట్ర వైద్యారోగ్య శాఖ అధికారులు జారీ చేసిన బర్త్ సర్టిఫికెట్‌లో పుట్టిన తేదీ 2010 ఆగస్ట్ 12వ తేదీ అని ఉండటం ఇప్పుడు ఈ కేసులో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. బాధితురాలికి బర్త్ సర్టిఫికెట్లు రెండు వేర్వేరుగా ఉండటంతో ఇప్పుడు ఈ కేసులో గందరగోళం నెలకొంది. ఈ కేసులో విచారణ జరుపుతున్న సిట్ అధికారులు కూడా బాధితురాలికి సంబంధించిన బర్త్ సర్టిఫికెట్లపై ఫోకస్ పెట్టారు. ఆ నేపథ్యంలోనే గత కొన్నేళ్లుగా స్కూల్ సర్టిఫికెట్లలో ఆ బాధితురాలు నమోదు చేసిన పలు పుట్టిన తేదీ వివరాలను కూడా దర్యాప్తు అధికారులు పరిశీలిస్తున్నారు. అందులో వేర్వేరు పేర్లు, వేర్వేరు పుట్టిన తేదీలు ఉండటంతో ఈ కేసు విచారణ అధికారులకు కొత్త తలనొప్పిగా మారింది. ఇక 2021లో ఆ బాలికపై నమోదైన మైనర్ డ్రైవింగ్ కేసు ఛార్జిషీట్‌లో ఆమె వయస్సు 15 ఏళ్లుగా పేర్కొన్నట్లు తెలుస్తోంది. మరోవైపు.. బాధితురాలి కుటుంబానికి రూ.వందల కోట్ల ఆస్తులు ఉన్నాయని ప్రచారం జరుగుతున్న వేళ.. వారికి రేషన్ కార్డు మాత్రమే ఉందని సమాచారం. ఈ పోక్సో కేసులో రోజుకో రకమైన విషయాలు, ట్విస్ట్‌లు చోటు చేసుకుంటుండటంతో.. కేసును తేల్చేందుకు సిట్ అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

**అరెస్ట్ చేసి తీరుతాం**

రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ కేసు వ్యవహారంపై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బుధవారం హైదరాబాద్‌లో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడిన మహేష్ కుమార్ గౌడ్.. ఈ కేసులో వస్తున్న ఆరోపణలను తోసిపుచ్చారు. బండి భగీరథ్‌పై నమోదైన కేసు విచారణలో ఎలాంటి ఆలస్యం జరగడం లేదని తేల్చి చెప్పారు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతూ ఉందని వెల్లడించారు. బండి భగీరథ్‌ను తప్పకుండా అరెస్ట్ చేస్తారని.. అందులో ఎలాంటి అనుమానాలు అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే బండి భగీరథ్ అరెస్ట్ కాకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వమే అడ్డుపడుతోందని వస్తున్న విమర్శలను కొట్టిపారేసిన మహేష్ కుమార్ గౌడ్.. అతడు అరెస్ట్ అవకుండా అడ్డుకోవడం ఎవరి వల్లా కాదని పేర్కొన్నారు. ఈ కేసు నుంచి బండి భగీరథ్‌ను తప్పించే అవసరం తమకు లేదని వెల్లడించారు. ప్రస్తుతం బండి భగీరథ్ పరారీలో ఉన్నట్లు తెలిసిందన్న టీపీసీసీ చీఫ్.. ఈ కొద్ది రోజుల్లోనే అతడు విదేశాలకు పారిపోయాడని మాత్రం తాము అనుకోవడం లేదని తెలిపారు. ఒకవేళ నిజంగానే అతడు వేరే దేశాలకు వెళ్లిపోయినా.. అక్కడి నుంచి మళ్లీ భారత్‌కు రప్పించడం అంత పెద్ద కష్టం కాదని తేల్చి చెప్పారు. ఇక ఈ పోక్సో కేసులో దర్యాప్తును వేగవంతం చేసిన కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ నేతృత్వంలోని సిట్ అధికారులు.. ఇవాళ విచారణకు రావాలని బండి భగీరథ్‌కు నిన్ననే నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. మైనర్ బాలికపై లైంగిక దాడి చేశారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి భగీరథ్‌ను విచారణ జరిపి ఈ కేసులో మరిన్ని వివరాలను సేకరించాలని సిట్ అధికారులు భావిస్తున్నారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని బండి భగీరథ్‌కు నోటీసులు ఇవ్వగా.. అసలు అతడు హాజరు అవుతాడా లేదా అనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

**ఆంజనేయస్వామిముందు ప్రమాణం చేస్తారా..**

తెలంగాణలో సంచలనం రేపిన బండి భగీరథ్ పోక్సో కేసు వ్యవహారంలో గత కొన్ని రోజులుగా తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.. తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో బండి భగీరథ్‌పై ఆరోపణలు చేసిన బాధితులను బెదిరించలేదని హనుమాన్ గుడిలో తడిబట్టలతో బండి సంజయ్ ప్రమాణం చేయాలని.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. నిజంగా బండి సంజయ్ హనుమాన్ భక్తుడు అయితే.. బండి భగీరథ్‌ను కొడుకును పోలీసులకు అప్పగించాలని సూచించారు. బండి సాయి భగీరథ్ రోజూ ఎక్కడ తిరుగుతున్నాడో బండి సంజయ్‌ను అడగాలని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సోమవారం నుంచి ఆదివారం వరకు ఏ దేవుడిని ప్రార్థిస్తామో చెప్పే బండి సంజయ్.. తన కుమారుడు సాయి భగీరథ్ సోమవారం నుంచి ఆదివారం వరకు ఎవరిని కొడుతాడు.. ఎవరిపై అఘాయిత్యానికి పాల్పడుతాడు.. ఏ పబ్లో ఉంటాడు.. ఏ హుక్కా సెంటర్లో గడుపుతాడో చెప్పాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ నిజంగా హనుమాన్ భక్తుడేనా అని ప్రశ్నించారు. అయితే బండి సంజయ్ కానీ.. అతని కుమారుడు బండి సాయి భగీరథ్ కానీ.. ఏనాడైనా హనుమాన్ మాల ధరించారా.. హనుమాన్ చాలీసా ఎపుడైనా చదివారా అని నిలదీశారు. ఈ క్రమంలోనే ఒక వీడియో రిలీజ్ చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.. సుదీర్ఘ ట్వీట్ చేశారు. మనమంతా కాలినడకన, భక్తిశ్రద్ధలతో పాదయాత్ర చేస్తుంటే బండి సంజయ్ కొడుకు మాత్రం ఎందుకు బెంజ్ కార్లలో తిరుగుతున్నాడని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. సీతమ్మ కోసం ఆంజనేయస్వామి లంకను తగలబెట్టి.. సొంత తల్లి కాకపోయినా సీతమ్మనే తల్లిగా భావించి.. జీవితాంతం దేవతగా ప్రార్థించారని గుర్తు చేశారు. పెళ్లి చేసుకోకుండా జీవితాంతం ఒంటరిగా గడిపి, పరాయి స్త్రీని కన్నెత్తి కూడా చూడని ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు. కానీ సాయి భగీరథ్ మాత్రం.. మైనర్ అమ్మాయిపై అత్యాచారం చేసి.. ఎందుకు తప్పించుకొని తిరుగుతున్నాడని నిలదీశారు. తడిబట్టలతో వచ్చి హనుమాన్ ఆలయంలో.. బాధిత అమ్మాయి తల్లిని బెదిరించింది నిజమా, కాదా అని చెప్పమని అడగాలని ఆర్ఎస్ ప్రవీణ్ డిమాండ్ చేశారు. బండి సంజయ్ నిజమైన హనుమాన్ భక్తుడైతే.. ఆయన కుమారుడిని తక్షణమే పోలీసులకు అప్పగించమని నిలదీయండని పేర్కొన్నారు. హిందువుగా గర్విద్దాం.. హిందువుగా జీవిద్దాం.. తప్పు చేసిన హిందువును ప్రశ్నిద్దాం అంటూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ట్వీట్ చేశారు.

**బీఆర్ఎస్ నేతలకు ఉత్సాహం ఎందుకు– ఓవైసీ ప్రశ్న**

తెలంగాణలో తీవ్ర దుమారం రేపుతున్న కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పోక్సో కేసుకు సంబంధించి.. ఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ.. సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు.. ఈ వ్యవహారంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారని.. అయితే గతంలో వారి ప్రభుత్వం ఉన్నప్పుడు జరిగిన ఘటనలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని అసదుద్దీన్ ఓవైసీ ప్రశ్నించారు.

## కొత్త ఎస్ఎస్ ట్యాంక్ నుండి పట్టణ ప్రజలకు నీటి సరఫరా అవుతుంది

ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు మున్సిపల్ కమిషనర్



**గుంతకల్లు మే 13 (ప్రజా జ్యోతి):** పాత ఎస్ఎస్ ట్యాంక్ రిజర్వాయర్ నందు గుర్తు తెలియని వ్యక్తి మంగళవారం మరణించడం జరిగింది. అయితే ప్రస్తుతము గుంతకల్లు పట్టణంలో తాగు నీటిని కొత్త ఎస్ఎస్ ట్యాంకు రిజర్వాయర్ నుండి మాత్రమే నీటిని సరఫరా చేస్తున్నామని, పట్టణ ప్రజలకు త్రాగునీటి విషయములో ఎటువంటి ఆందోళన చెందవద్దని మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి పత్రికలు ద్వారా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె మాట్లాడు తూ సదరు రిజర్వాయర్ పరిసర ప్రాంతములలో ఉన్న చెట్లను తొలగించు పని ప్రస్తుతం జరుగుతున్నది. ఇక్కడ పని చేయి సిబ్బందిని వెంటనే విధుల నుంచి తొలగించి వారి స్థానములో వేరొకరిని ఏర్పాటు చేయ డమైనది. మరియు 24 గంటలు నిఘా కొరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయుటకు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించడ మైదని, కావున పట్టణ ప్రజలు రిజర్వార్ పరిసర ప్రాంతముల కు మున్సిపల్ అధికారుల ముందస్తు అనుమతి లేకుం డా వెళ్లకూడదని ఆదేశించడం అయినది. మున్సిపల్ ఉన్నతాధికారులు అనుమతులు లేకుండా సదరు ప్రాంతములకు వెళ్లిన వారిపై ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు చట్ట పరమైన చర్యలు తీసుకోబ డునని తెలియజేశారు. ఈ విషయములో పట్టణ ప్రజలందరూ సహకరించవ లసిందిగా మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి కోరడమైనది.

## పట్టణాభివృద్ధి పనులపై కలెక్టర్ దృష్టి

యూపీహెచ్‌సీ, మున్సిపల్ పార్క్

పనులను పరిశీలించిన కలెక్టర్ వినోద్ కుమార్



**బాపట్ల మే 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పట్టణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ బుధవారం రాత్రి ఆకస్మికంగా పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్‌సీ)తో పాటు పెయింటర్స్ కాలనీలో అభివృద్ధి చేస్తున్న మున్సిపల్ పార్క్ పనుల పురోగతిని అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిర్మిస్తున్న యూపీహెచ్‌సీ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. భవన నిర్మాణం నుంచి అంతర్గత సౌకర్యాల వరకు ప్రతి అంశంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. ఆధునిక వైద్య సేవలకు అనుగుణంగా అవసరమైన సదుపాయాలు కల్పించాలని మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథ్ రెడ్డి, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్. విజయమ్మలకు సూచనలు చేశారు. అనంతరం పెయింటర్స్ కాలనీలో నిర్మాణంలో ఉన్న మున్సిపల్ పార్క్‌ను పరిశీలించిన కలెక్టర్, పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా పార్క్‌ను తీర్చిదిద్దాలని తెలిపారు. చిన్నారులు, యువత, మహిళలు, వృద్ధులు వినియోగించుకునే విధంగా వాకింగ్ ట్రాక్‌లు, కూర్చునే ఏర్పాట్లు, పచ్చదనం వంటి సౌకర్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పట్టణ అభివృద్ధి పనుల్లో వేగంతో పాటు నాణ్యత కూడా అత్యంత ముఖ్యమని పేర్కొన్న కలెక్టర్, నిర్ణీత గడువులో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, డీఎస్ కృష్ణారెడ్డి, మున్సిపల్ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి టీడీపీలో చేరికలు ఎమ్మెల్యే ఎంజీఆర్.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం** తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు, స్థానిక నాయకత్వంపై నమ్మకంతో 100 కుటుంబాలు టీడీపీలో చేరిక. పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శాసనసభ్యులు అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు సమక్షంలో ఎల్ ఎన్ పేట మండలం బొత్తాడసింగి గ్రామానికి చెందిన 184వ ఫోకస్ బూత్ లో వార్డు మెంబర్స్ సవర భాస్కరరావు, సవర కాంతారావు,సవర బినోద్ ,సవర యశో,వీరితో పాటు వైసీపీని వీడి సుమారు 100 కుటుంబాలు టీడీపీలో చేరారు. పార్టీ సిద్ధాంతాలు,స్థానిక నాయకత్వంపై నమ్మకంతో ఈ కుటుంబాలు టీడీపీలో చేరినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫోకస్ బూత్ పరిశీలకులు ఇప్పిలి జగదీశ్వరరావు తో పాటు ఎల్ ఎన్ పేట మండల నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కానిస్టేబుల్‌ను ప్రేమపేరుతో మోసం చేసిన ఎస్సై

పోలీస్ స్టేషన్ లో కేసు...

ఎస్సైని సస్పెండ్ చేసిన అధికారులు

**హైదరాబాద్ :** ప్రేమ పేరుతో మహిళా కానిస్టుబుల్ ను వంచించిన ఎస్సైని అధికారులు సస్పెండ్ చేసారు. కొల్లూరు పోలీస్ స్టేషన్ లో ఎస్సె గా పని చేస్తున్న 2018 బ్యాచ్ కి చెందిన ఎస్సీ సురేష్ కుమార్ కు కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పని చేస్తున్న లేడీ కానిస్టేబుల్ తో పరిచయం ఏర్పడింది. తరువాత ఇద్దరిమధ్య ప్రేమ చిగురించింది. పెళ్లి చేసుకుంటానని హామీ ఇవ్వడంతో యువతి సురేష్ కు మరింత దగ్గరైంది. కొన్నాళ్ల తర్వాత పెళ్లి విషయంపై ఒత్తిడి చేసింది. అయితే ఏవో సాకులు చెప్పి సురేష్ తప్పించుకునే ప్రయత్నం చేసాడు. ఈమధ్య పెళ్లి విషయంలో ఇద్దరిమధ్య గొడవ జరిగినట్లు సమాచారం. ఎస్సై సురేష్ తనను మోసం చేయడానికి యత్నిస్తున్నట్లు అనుమానించిన మహిళా కానిస్టేబుల్ గట్టిగా నిలదీసింది. దీంతో ఆమెపై ఎదురుతిరిగిన సురేష్, పెళ్లి చేసుకోవడం కుదరదని తేల్చి చెప్పాడు. యువతి అతనిపై కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఉచిత విద్య

## మండల విద్యాధికారులు సుధారాణి,కబీర్ సాబ్

## కోగిలతోటలో ఘనంగా 'బడి పిలుస్తోంది' కార్యక్రమం

## విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలంటూ పిలుపు





**హోళగుంద, మే 13, ప్రజా జ్యోతి న్యూస్ -** ప్రభుత్వ పాఠశాలలోనే అందరికీ నాణ్యమైన ఉచిత విద్య, సదుపాయాలు అందుతాయని, తల్లిదండ్రులు తమ బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని మండల విద్యాశాఖ అధికారులు సుధారాణి, కబీర్ సాబ్ లు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని కోగిలతోట గ్రామంలో 'బడి పిలుస్తోంది' కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్యను పెంచడం,నాణ్యమైన విద్యను అందరికీ చేరువ చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అంగన్‌వాడి కేంద్రాల్లోని 5 ఏళ్లు పైబడిన చిన్నారులను పాఠశాలల్లో చేర్పించడం మరియు గ్రామంలోని బడి బయట ఉన్న 1వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులను గుర్తించి అడ్మిషన్లు కల్పించడమని వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యాధికారులు అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించి, చిన్నారులను పాఠశాలలో చేర్పించే ప్రక్రియను ప్రారంభించారు. ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపకుండా, ప్రభుత్వ బడులకే విద్యార్థులను పంపాలని తల్లిదండ్రులను వారు కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న సౌకర్యాలను విద్యాధికారులు ప్రజలకు వివరించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఉచిత విద్య,రుచికరమైన మధ్యాహ్న భోజన పథకం,ఉచిత యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, బ్యాగులు,షూస్,ఇంగ్లీష్ అభ్యాసానికి ప్రత్యేకంగా డిక్షనరీలు వంటి ప్రభుత్వం విద్యార్థుల కోసం కల్పిస్తున్న అనేక విద్యా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సి ఆర్ పి లు, ఎస్ ఎం సి సభ్యులు,విద్యార్థులు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా మరియు బాలికల భద్రతపై అవగాహన సదసు





**గుంతకల్ మే 14 (ప్రజా జ్యోతి):** మహిళలు మరియు బాలికల భద్రతపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారిస్తుందని డీఎస్పీ శ్రీనివాస్ అన్నారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు డిఎస్పి శ్రీనివాస్ బుధవారం పట్టణంలో 60 అడుగుల రోడ్డులోని బలిజ కళ్యాణమం డపం లో మహిళ మరియు బాలికల భద్రతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. మహిళలు ఎదుర్కొనే సమస్యలు, వేధింపుల నుంచి రక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను ఎలా సంప్రదించాలి, హెల్ప్ లైన్ నంబర్లు తదితర అంశాలను వివరించారు. అనంతరం సైబర్ నేరాలు, ఓటిపి, బ్యాంకు వివరాలు ఇతరులతో పంచుకోకూడదని, అపరిచిత ఫోన్ కాల్స్, సోషల్ మీడియా లో జరుగుతున్న మోసాలపై జాగ్రత్తగా ఉండాలని మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు రెండవ పట్టణ సీఐ వంశీ కృష్ణ, రూరల్ సిఐ ప్రవీణ్ కుమార్, మహిళా పోలీస్ స్టేషన్ సి ఐ, రెండవ పట్టణ ఎస్ఐ సురేష్ కుమార్, రెండవ పట్టణ సిబ్బంది, మహిళలు, బాలికలు పాల్గొన్నారు.

## ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా రేలా ఉత్సవాలు

**ప్రతి గ్రామం నుంచి భారీగా పాల్గొనాలని గిరిజన సంఘం పిలుపు**



**కూనవరం, మే 13 (ప్రజాజ్యోతి):** గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న రేలా ఉత్సవాలను జయప్రదం చేయాలని మండలంలోని బోదునూరు, పాలగూడెం గ్రామాల్లో గిరిజన సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం నాయకుడు పాయం సీతారామయ్య మాట్లాడుతూ ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడడం ప్రతి ఆదివాసి బాధ్యత అని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులు దోపిడీకి గురవుతున్నారని, ఇప్పటికైనా మేల్కొని తమ హక్కులు, చట్టాల కోసం పోరాడాలని సూచించారు. అంతరించిపోతున్న కళలు, ఆచారాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఉత్సవాల ద్వారా ఆదివాసీ సమాజం ఒక తాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలకు పుట్టినిల్లు అయిన ఏజెన్సీ ప్రాంతం పాలక ప్రభుత్వాల నిర్లక్ష్యంతో ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి గ్రామం నుంచి పెద్ద ఎత్తున ఆదివాసులు తరలివచ్చి రేలా ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో బాబు బొర్రయ్య, రైతు సంఘం నాయకులు మేకల నాగేశ్వరరావు, మడెం బాబురావు, కామయ్య, పొద్దయ్య ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై మూడవరోజు సిపిఎం పోరుబాట పాదయాత్ర



**గుంతకల్లు మే 13 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరుబాట పాదయాత్ర బుధవారం ముడవ రోజు సందర్భంగా పట్టణంలో 26,32 వ వార్డులు ప్రశాంతి నగర్, సిఐటియు కాలనీ, ద్వారకా నగర్ నందు కొనసాగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్, కార్యదర్శి వర్గ సభ్యులు జగ్గిలి రమేష్, సాకే నాగరాజు, మాట్లాడుతూ ప్రశాంతి నగర్, ద్వారకా నగర్, సిఐటియు కాలనీలు ఏర్పడి దాదాపుగా 25 సంవత్సరాలు పైబడి అయింది ఈ ప్రాంతాలలో పూర్తిస్థాయిలో మౌళిక వసతులు కల్పించడంలో మున్సిపల్ అధి కారులు ప్రజా ప్రతినిధులు విఫలం చెందారు. ఈ ప్రాంతంలో సిమెంటు రోడ్లు మురికి కాలువలు మంచినీటి పైప్లైన్లు పూర్తిస్థాయిలో లేవు వారానికి ఒకసారి మంచినీరు వస్తున్నా యన్నారు,నీరు వారం రోజులు నిల్వ ఉండడం వలన నీటిలో పురుగులు పట్టడం దుర్వాసన రావడం జరుగుతుంది. ఈ నీరు త్రాగడం వల్ల ప్రజలు అనారో గ్యానికి గురవుతు న్నారు. అలాగే పారిశుధ్యం పూర్తిస్థాయిలో లోపించింది పారి శుద్ధ కార్మి కుల సంఖ్యను పెంచాలి ఈ ప్రాంత వాసులం దరూ మున్సిపాలిటీకి వేలాది రూపాయలు గుత్త లు కడుతున్నారు అయినా కూడా ఈ ప్రాంతాలలో సిమెంటు రోడ్లు, మురికి కాలు వలు, విద్యుత్ స్తంభా లు, వీధిలైట్లు, పూర్తి స్థాయిలో లేక ప్రజలు చాలా ఇబ్బందు లు పడుతున్నారు. ఇప్పటికై నా ఈ ప్రాంతాలలో పూర్తి స్థాయి లో మౌలిక వసతులు కల్పిం చాలన్నారు. దోమల బెడద ఎక్కువగా ఉంది ఈ సమస్యల పరిష్కారం కొరకై ఈనెల 15వ తేదీన ఉదయం 10 గంటలకు మున్సిపల్ ఆఫీస్ వద్ద జరుగు మహాధర్నా నిర్వహించడం జరుగు తుందని, కార్యక్రమం లో ప్రజలందరూ పాల్గొని సమస్య పరిష్కారం కొరకు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి శ్రీనివాసులు, సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు సురేంద్ర, రాముడు నాయక్, ఉల్లిగప్ప, ఖాదర్, కిష్టప్ప, ఈరన్న, ఫక్రుద్దీన్, శెక్షావలి ఆప్రాంతవాసులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యక్రమాలకు హాజరైన కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె :మే=13 ప్రజాజ్యోతి** బనగానపల్లె నియోజకవర్గ ంలో పలు శుభ కార్యక్రమాలకు హాజరైన బనగానపల్లె మాజీ ఎమ్మె ల్యే కాటసాని రామిరెడ్డి ఆవుకు మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి బనగానపల్లె పట్టణ వైఎస్సా ర్సీపీ అధ్యక్షుడు అబ్దుల్ ఫైజ్, జిల్లా అధి కార ప్రతి నిధి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి,వైఎస్సార్సీపీ నాయకులు బండి బ్రహ్మానందరెడ్డి,రమణ, తదితరులు పాల్గొన్నారు

## చెవిటమ్మ తల్లి ఆలయ పున

**:ప్రతిష్టకు50,000.రూ /.భారీ విరాళం. అందజేసిన ఎంజీఆర్.**





**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్.పాతపట్నం** మండలం కాగువాడ గ్రామంలో శ్రీశ్రీశ్రీ చెవిటమ్మ తల్లి ఆలయ పునః ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని 50,000/- వేలు రూపాయలు విరాళం అందజేశారు. ఆలయాల ప్రతిష్ట మహోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన అనం తరం ఆలయశీ అభివృద్ధికి 50,000/- వేలు రూపాయలు భారీ విరాళం అందించిన పాతపట్నం నియో జకవర్గం శాసన సభ్యులు మామిడి గోవిందరావు. అనం తరం ఎమ్మెల్యే కమిటీ సభ్యులు, గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామాలలో భక్తిభావం పెంపొందించేలా ఆలయ ప్రతిష్ట జరగడం సంతోషకరమని, ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఎన్డీఏ కూటమి నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గుంతకల్ మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి



**గుంతకల్లు మే 13 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని దోనిముక్కల రోడ్డులో నివాసం ఉండే బండి మాణిక్యం కుమారుడు వివాహం ఆహ్వానం మేరకు గుంతకల్లు స్వామి కళ్యాణ మండపంలో జరుగుతున్న వివాహ శుభకార్యం లో ముఖ్యఅతిథిగా గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి పాల్గొని మహేంద్ర, రాజేశ్వరి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## గండి కొత్తగూడెం--నల్లమామిడి గ్రామాలకు రోడ్డు మంజూరు చేయాలి

**ఐటిడిఏ ప్రాజెక్టు అధికారికి**

**గ్రామస్తులు, సీపీఎం నాయకుల వినతి**



**కూనవరం, మే 13 (ప్రజాజ్యోతి):** కూనవరం మండలంలోని గండి కొత్తగూడెం, నల్లమామిడి గ్రామాలకు తక్షణమే రోడ్డు మంజూరు చేయాలని కోరుతూ గ్రామస్తులు, సీపీఎం నాయకులు బుధవారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రతి సారి అధికారులను కలిసినప్పుడు "ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కావాలి" అనే సమాధానంతోనే సరిపెడుతున్నారని విమర్శించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు గ్రామసభలకు వచ్చి సమస్యలను పై అధికారుల వద్దకు మళ్లించడం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని అన్నారు. కూటమి ప్రభుత్వ విజన్ ప్రకారం రాష్ట్రంలోని మారుమూల గ్రామాలు, గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందాల్సి ఉండగా, ఏజెన్సీ ప్రాంతాలను నిర్లక్ష్యం చేసి పట్టణాల అభివృద్ధిపైనే దృష్టి సారించడం బాధాకరమని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాలపై చిన్నచూపు చూపడం తగదని దుయ్యబట్టారు. ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధిపై ప్రభుత్వం తన నిర్లక్ష్య ధోరణిని విడనాడకపోతే, సీపీఎం పార్టీ ప్రజలతో కలిసి ఆందోళనలను మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు తెల్లం తమ్మయ్య, ఉయ్యిక కన్నయ్య, లక్ష్మయ్య, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పాతపట్నం మార్కెట్ యార్డ్‌లో యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహణ.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్.పాతపట్నం** పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో యువతకు డ్రగ్స్ వినియోగం, మద్యం సేవనం మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించబడింది. యువత సమాజంలో సరైన మార్గంలో ముందుకు సాగాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా సూచనలు ఇచ్చారు. పాతపట్నం సీఐ ఎన్. సన్యాసి నాయుడు పాల్గొని యువతకు ముఖ్యమైన సూచనలు చేశారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే, కుటుంబం మరియు సమాజంపై పడే ప్రభావం గురించి వివరించారు. అలాగే చట్టపరమైన చర్యలు, పోలీస్ శాఖ తీసుకుంటున్న కఠిన చర్యలపై కూడా అవగాహన కల్పించారు. యువత సానుకూల దిశగా ముందుకు సాగి, సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమానికి స్థానికులు, యువత హాజరయ్యారు.



## శర్వానంద్--శ్రీను వైట్ల క్రేజీ కాంబో.. హీరోయిన్‌గా మానస!

శర్వానంద్ వరుస విజయాలతో దూసుకుపోతూ ఇప్పుడు కామెడీ కింగ్ శ్రీను వైట్లతో కొత్త ప్రాజెక్ట్‌ను ఖరారు చేశారు. టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్‌తో కూడిన ఈ సినిమా వినోదానికి సైన్స్ ఫిక్షన్ ఎలిమెంట్స్ జోడించబోతున్నట్లు సమాచారం. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత అనిల్ సుంకర నిర్మాణంలో జులై 2026 నుంచి షూటింగ్ ప్రారంభమై వచ్చే సంక్రాంతికి విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంలో శర్వానంద్ సరసన నటించబోయే హీరోయిన్‌గా మొదట పూజా హెగ్డే, మమితా బైజు వంటి స్టార్ హీరోయిన్ల పేర్లు ప్రచారంలోకి వచ్చినా తాజా సమాచారం ప్రకారం 'మిస్ ఇండియా' రన్నరప్ మానస వారణాసి ఎంపికైనట్లు టాలీవుడ్ టాక్. ఇటీవల 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాలో తన నటనతో మానస మంచి గుర్తింపు తెచ్చుకుంది. దాంతో మానస, శర్వాతో జోడీ కట్టడం ఫ్రెష్ ఫీల్‌ను తెస్తుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్ తుది దశలో ఉంది. త్వరలోనే హీరోయిన్‌తో పాటు ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను అధికారికంగా ప్రకటించనున్నారు. ప్రస్తుతం సంపత్ నంది దర్శకత్వంలో 1960ల నాటి పీరియడ్ డ్రామా 'భోగి' షూటింగ్‌లో శర్వానంద్ బిజీగా ఉన్నారు. ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయతి కథానాయికలుగా నటిస్తున్నారు. ఉత్తర తెలంగాణ – మహారాష్ట్ర ప్రాంతాలతో ముడిపడిన ఈ పీరియాడిక్ స్టోరీని పాన్ ఇండియా రేంజ్‌లో నిర్మిస్తున్నారు. ఇందులో రోహిత్ పాఠక్ కూడా కీలక పాత్రలు పోషిస్తున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె. రాధామోహన్ నిర్మించిన ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు. 'భోగి' చిత్రం ఆగష్టు 28, 2026న థియేటర్లలో విడుదల కానుంది.

## వన్స్‌మోర్.. అల్లు అర్జున్‌తో 'బుట్టబొమ్మ' రొమాన్స్..!




టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ ప్రస్తుతం రాకా సినిమాతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. ఇదిలా ఉంటే మరోవైపు తమిళ దర్శకుడు లోకేశ్ కనగరాజ్‌తో ఓ సినిమాకు గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చేశాడు. ఏఏ23గా రాబోతున్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వార్త మూవీ లవర్స్‌ను ఎక్జయిటింగ్ అయ్యేలా చేస్తోంది. పొడుగు కాళ్ల సుందరి పూజా హెగ్డే ఈ చిత్రంలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించనుందట.

పూజా హెగ్డే ఇప్పటికే బన్నీతో కలిసి దువ్వాడ జగన్నాథం, అల వైకుంఠపురంలో సినిమాల్లో నటించింది. సిల్వర్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేసిన ఈ బుట్టబొమ్మ మరోసారి అల్లు అర్జున్‌తో నటించబోతుందన్న వార్తను మూవీ లవర్స్‌తోపాటు అభిమానులు, ఫాలోవర్లు ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. ప్రస్తుతం ఏఏ23 ప్రాజెక్ట్ ప్రీ ప్రొడక్షన్ దశలో ఉంది. అల్లు అర్జున్ నటిస్తోన్న రాకా షూటింగ్ పూర్తయిన తర్వాత ఈ మూవీ సెట్స్‌పైకి వెళ్లనుంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోన్న ఈ చిత్రానికి అనిరుద్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తున్నాడు. గతేడాది రజినీకాంత్ టైటిల్ రోల్‌లో నటించిన కూలీ సినిమాలో మోనికా సాంగ్‌లో మెరిసింది. విజయ్‌తో నటించిన జయనాయగన్ విడుదలకు రెడీ అవుతోంది. తెలుగులో దుల్కర్ సల్మాన్ డీక్యూ41లో హీరోయిన్‌గా నటిస్తోంది. మరోవైపు తమిళంలో నటిస్తోన్న కాంచన 4 చిత్రీకరణ దశలో ఉంది.



## ఇక 7 రోజులు మాత్రమే'.. బర్త్ డేకు బిగ్ సర్‌ప్రైజ్

జూనియర్ ఎన్టీఆర్– ప్రశాంత్ నీల్ కాంబోలో వస్తోన్న పీరియాడికల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ డ్రాగన్(ప్రచారంలో ఉన్న టైటిల్). ఈ చిత్రంలో కాంతార బ్యూటీ రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ సినిమా అప్‌డేట్స్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈనెల 20న యంగ్ టైగర్ బర్త్ డేకు ఏదైనా సర్‌ప్రైజ్ ఇస్తారా? అని వెయిటింగ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మేకర్స్ క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ఈ నెల 20న జూనియర్ బర్త్ డే సందర్భంగా డ్రాగన్ ఫస్ట్ గ్లింప్స్ రిలీజ్ చేయనున్నట్లు వెల్లడించారు. ఇంకా కేవలం 7 రోజుల సమయం మాత్రమే మిగిలి ఉందని చిత్ర బృందం ట్వీట్ చేసింది. దీంతో యంగ్ టైగర్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. కాగా.. ఈ చిత్రాన్ని నందమూరి కల్యాణ్‌రామ్, నవీన్ యేర్నేని, వై. రవిశంకర్, కొసరాజు హరికృష్ణ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది థియేటర్లలో సందడి చేయనుంది.



## సమంత 'మా ఇంటి బంగారం' కొత్త రిలీజ్ డేట్.. యాంగ్రీ లుక్‌తో అదిరిపోయిన పోస్టర్!

స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'మా ఇంటి బంగారం'పై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ ఆసక్తి నెలకొంది. ఫీమేల్ సెంట్రిక్ కథాంశంతో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి ప్రముఖ దర్శకురాలు నందిని రెడ్డి దర్శకత్వం వహిస్తుండటంతో సినీ అభిమానుల్లో అంచనాలు మరింత పెరిగాయి. మొదట ఈ సినిమాను మే 15న విడుదల చేయాలని మేకర్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ మూవీ రిలీజ్ వాయిదా పడింది. దీంతో అభిమానులు కొత్త రిలీజ్ డేట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తుండగా.. తాజాగా చిత్రబృందం అధికారిక ప్రకటనతో క్లారిటీ ఇచ్చింది. 'మా ఇంటి బంగారం' చిత్రాన్ని జూన్ 16న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన కొత్త పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సంప్రదాయ పట్టుచీరలో కనిపిస్తున్న సమంత చేతిలో తుపాకీ పట్టుకుని సీరియస్, యాంగ్రీ లుక్‌లో కనిపించడం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోంది. పోస్టర్‌ను చూస్తుంటే సినిమాలో ఆమె పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉండబోతుందనే అభిప్రాయం అభిమానుల్లో వ్యక్తమవుతోంది. ఇప్పటికే ఈ సినిమాపై మంచి బజ్ ఏర్పడగా.. తాజా పోస్టర్ ఆ హైప్‌ను మరింత పెంచింది. ముఖ్యంగా సమంత గత కొంతకాలంగా విభిన్న కథలను ఎంచుకుంటూ నటిగా కొత్త కోణాలను చూపిస్తోంది. ఈ క్రమంలో 'మా ఇంటి బంగారం' కూడా ఆమె కెరీర్‌లో మరో ప్రత్యేక చిత్రంగా నిలుస్తుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ చిత్రాన్ని ట్రలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. సంగీత దర్శకుడు సంతోష్ నారాయణ్ ఈ సినిమాకు సంగీతం అందిస్తుండటం మరో ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఆయన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలు సినిమాకు అదనపు బలంగా నిలుస్తాయని అభిమానులు ఆశిస్తున్నారు. ఇక సమంతకు గత కొంతకాలంగా సోలో హిట్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో 'మా ఇంటి బంగారం' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో చూడాలి.



## ఉదయ్ కిరణ్ హీరోయిన్ మూవీ.. రిలీజ్ ఎప్పుడంటే?

నాజర్, అంజలి ప్రధాన పాత్రల్లో వస్తోన్న ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్ ముసలోడికి దసరా పండుగ. ఈ సినిమాకు మనోహర్ దర్శకత్వం వహించారు. రమణా ఫిలిమ్స్ బ్యానర్‌పై నిర్మాత రమణ వాళ్లె నిర్మించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ సినిమా మే 15న థియేటర్లలో సందడి చేయనుంది. ఇప్పటికే రిలీజైన ట్రైలర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ సందర్భంగా నిర్మాత రమణ మాట్లాడుతూ.. "ప్రేక్షకులు థియేటర్‌కు వస్తే రెండు గంటల పాటు కష్టాలన్నీ మర్చిపోయి హాయిగా నవ్వుకునేలా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దాం. సినిమా అవుట్‌పుట్ పట్ల మేము చాలా ఆత్మవిశ్వాసంతో ఉన్నాం. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు మంచి రెస్పాన్స్ వస్తోంది. సినిమా ప్రతి ఒక్కరికి నచ్చుతుందని నమ్మకముంది. ఈ సినిమాను మా పితృ సమానులు దివంగత దర్శకుడు ఈవీవీ సత్యనారాయణకు అంకితమిస్తున్నాం" అని తెలిపారు. ఈ సినిమాలో అనిత (నువ్వు నేను ఫేం), కోవై సరళ, శరణ్య, సత్య కీలక పాత్రల్లో నటించారు. ఈ మూవీకి డి. ఇమాన్ సంగీతమందించారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,